



# వార్త మిర్రర్

ఆదివారం, అక్టోబరు 23, 2022

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## మళ్లీ కాంగ్రెస్‌లో కల్లోలం సృష్టించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో ఆ పార్టీ నేత కోమ టిరెడ్డి వెంకటరెడ్డి కొరకరాని కొయ్యగా మారారు. ఆయన తెలంగాణ కాంగ్రెస్‌లో స్టార్ క్యాంపెయినర్ గా ఉన్నారు. కీలకమైన పదవిలో ఉన్న ఆయన మునుగోడు ఉప ఎన్నికలో ప్రచారం చేయకుండా ఆస్ట్రేలియాకు వెళ్లారు. అక్కడికి వెళ్లి ఆయన పని ఆయన చేసుకుంటున్నారా అంటే అదీ లేదు. మునుగోడు సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో వెంకటరెడ్డి పుండు మీద కారం చల్లినట్లుగా వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ నేతల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నారు. మునుగోడు ఎన్నికల వేళ వెంకటరెడ్డి తన వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో కలకలం రేపుతున్నారు. టీపీసీసీ నాయకత్వంపై అసంతృప్తితో ఉంటూ, ఉప ఎన్నిక ప్రచారానికి దూరంగా ఉన్న కోమటిరెడ్డి.. అదే పార్టీకి చెందిన ఓ నాయకుడితో సంభాషించినట్లుగా ఆడియో ఒకటి శుక్రవారం వైరల్ అయింది. తన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలంటూ మునుగోడు మండలం దుబ్బకాల్వ గ్రామానికి చెందిన జబ్బార్ అనే కాంగ్రెస్ నాయకుడికి వెంకట్‌రెడ్డి సూచించినట్లు ఆ ఆడియోలో ఉండడం వివాదాస్పదమైంది. ఈ వీడియో దుమారం చల్లారకుండానే ఆయన ఆస్ట్రేలియాలో చేసిన వ్యాఖ్యలు మరోసారి వివాదస్పదమవుతున్నాయి. ఆస్ట్రేలియాలో ఎన్ఆర్ఐలతో వెంకట్‌రెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు. "మునుగోడులో నేను ప్రచారం చేస్తే.. ఓట్లు పెరుగుతాయి. అంతేకానీ కాంగ్రెస్ పార్టీ గెలవలేదు. ఓడిపోయే సీటుకు ప్రచారం ఎందుకు?... పాదయాత్ర చేద్దామనుకున్నా కానీ పార్టీలో ఒక్కొక్కరిది ఒక్కో గ్రూప్. మునుగోడులో రెండు అధికార పార్టీలు కొట్లాడుతున్నప్పుడు మనమేం చేయగలం. నేను 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి తెలంగాణ కోసం పోరాటం చేశా. ఇక ఈ రాజకీయాలు చాలు" అంటూ వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వరుసగా వెంకటరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు తీవ్రమైన దుమారం రేపుతున్నాయి. ఆయనపై కొందరు కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతమ్ శుక్రవారమే ఏఐసీసీ పెద్దలు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గేకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారికి లేఖలు రాశారు.

### మునుగోడులో జరుగుతోంది వీధి కుక్కల కొట్లాట: షర్మిల



దేశంలోనే అతిపెద్ద స్కామ్ కాళేశ్వరం ప్రాజెక్టు అని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. కమీషన్ల కోసమే కేసీఆర్ కాళేశ్వరం రీడిజైన్ అన్నారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ , కాంగ్రెస్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. దేశంలోనే అతిపెద్ద స్కామ్ కాళేశ్వరం ప్రాజెక్టు అని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. కమీషన్ల కోసమే కేసీఆర్ కాళేశ్వరం రీడిజైన్ అన్నారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ , కాంగ్రెస్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కేంద్రమంత్రులు విమర్శలకే పరిమితం అవుతున్నారన్నారు. దేశానికి కాపలా కుక్కలమన్న... కేంద్రమంత్రులు ఎందుకు విచారణ చేయడం లేదని షర్మిల ప్రశ్నించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. "అవినీతి జరిగిందని చెప్పినా ఎందుకు దర్యాప్తు చేయడం లేదు? మునుగోడు లో జరుగుతోంది వీధి కుక్కల కొట్లాట. అత్యంత ఖరీదైన ఎన్నిక మునుగోడులో జరుగుతోంది. సంతలో పశువుల లెక్క నేతలు అమ్ముడుపోతున్నారు. అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి" అని పేర్కొన్నారు.

## టీఆర్ఎస్ మునిగిపోయే నావా ... అందులోకి తానెందుకు వెళ్తా



నల్లగొండ: టీఆర్ఎస్ మునిగిపోయే నావా అని... అందులోకి తానెందుకు వెళ్తానని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. శనివారం ఏబీఎన్‌తో మాట్లాడుతూ... నిన్న టీఆర్ఎస్‌లోకి వెళ్ళిన వాళ్ల రిజైన్ లెటర్స్ ప్రగతి భవన్‌లోనే టైప్ అయ్యాయన్నారు. "టీఆర్ఎస్ పార్టీ కుండకు రంధ్రం కొట్టిందే నేను. నేను వెలమ కాబట్టే నాపై బురద చల్లుతున్నారు. టీఆర్ఎస్ పార్టీ జైత్రయాత్ర అపిందే నేను. బీజేపీ నుండి పోతున్నవాళ్ళు తమ అవసరాల కోసం వెళు_న్నారు. వెళ్తున్న వాళ్ళని మేమే పంపి ఉండొచ్చు కదా?. మనుషులు టీఆర్ఎస్ లోకి వెళ్ళినా వాళ్ల మనుసులు మాత్రం మాతోనే ఉంటాయి" అని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి మంత్రిగా ఉన్నప్పుడు 119 నియోజకవర్గాలను దత్తత తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ , తెలంగాణ పోలీసులు తమ ఫోన్స్ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీలోకి వచ్చే వాళ్ల గురించి తమకంటే కేసీఆర్ దగ్గరే ఎక్కువ ఇన్ఫర్మేషన్ ఉందని రఘునందన్ రావు పేర్కొన్నారు.



## కేసీఆర్ ను గద్దె దింపాలనే రాజీనామా చేశా : రాజగోపాల్ రెడ్డి

సీఎం కేసీఆర్ ను గద్దె దింపాలనే తాను రాజీనామా చేశానని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఒక నియంతలా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఈటల రాజేందర్ పై తప్పుడు ఆరోపణలు చేసి, మంత్రి వర్గం నుంచి తొలగించారని విమర్శలు చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా 12మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొని ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలవి బానిస బతుకులుగా మారాయని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మూడున్నరేళ్లు ఉన్నా ప్రజలకు న్యాయం చేయలేకపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల తప్ప రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో అభివృద్ధి జరగడం లేదన్నారు. ఉపఎన్నిక వస్తే ఓట్లు దండుకోవడం కోసం.. టీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి పనులు చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉపఎన్నికలో ఓడిపోతామన్న భయంతో గ్రామాల్లో ప్రచారానికి ఎమ్మెల్యేలు, మంత్రులను కేసీఆర్ పంపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'వన్ వెబ్ ఇండియా 1' ప్రయోగం 36 శాటిలైట్లతో నింగిలోకి ఇస్రో 'బాహుబలి' రాకెట్



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 'ఇస్రో' ప్రతిష్ఠాత్మక 'వన్ వెబ్ ఇండియా 1' మిషన్ ప్రయోగాన్ని అర్ధరాత్రి 12 గంటల 7 నిమిషాలకు నిర్వహించింది. తిరుపతిలోని భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ 'జీఎస్ఎల్వీ మార్క్%--%3' నింగిలోకి దూసుకెళ్లింది. 5,200 కిలోల బరువున్న 36 ఉపగ్రహాలను మోసుకొని నిర్ణీత కక్ష్యలోకి చేరింది. రాకెట్ భూమి నుంచి ఎగిరి.. విడతల వారీగా ఉపగ్రహాలను లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లోని నిర్ణీత కక్ష్యల్లోకి ప్రవేశపెట్టింది. అనంతరం వాటిని యూకేకి చెందిన గ్రౌండ్‌స్టేషన్ సిబ్బంది తమ ఆధీనంలోకి తీసుకున్నారు. కమర్షియల్ ప్రాతిపదికన నిర్వహించిన తొలి మల్టీ శాటిలైట్ మిషన్‌గా ఈ ప్రయోగం చరిత్రలో నిలిచిపోయింది. ఇక అంతకుముందు శుక్రవారం అర్ధరాత్రే ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్ డౌన్ మొదలైంది. శనివారం ఉదయం నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరీ దేవి ఆలయంలో ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీఎస్ఎల్వీ మార్క్ 3 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని అమ్మవారికి పూజలు జరిపారు.

**'వన్ వెబ్' లో ఎయిర్ టెల్ ఒక భాగస్వామి..**

'వన్ వెబ్' అనేది లండన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే మల్టీనేషనల్ ప్రైవేట్ శాటిలైట్ కమ్యూనికేషన్ కంపెనీ. ఇందులో యూకే ప్రభుత్వంతో పాటు మన దేశానికి చెందిన భారతీ ఎయిర్ టెల్, ఫ్రాన్స్ కంపెనీ యూటెల్ శాట్ ప్రధాన భాగస్వాములుగా ఉన్నాయి. ఇది 108 బ్రాడ్‌బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్ల ప్రయోగానికి సంబంధించి ఇస్రోకు చెందిన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) తో గతంలో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగానే తొలి విడతగా 36 కమర్షియల్ బ్రాడ్‌బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్లను ఇవాళ %+టూాఎ--%మార్క్3 (ఎల్‌వీ-ఎం 3) రాకెట్ ద్వారా రోదసీలోకి పంపించారు. వచ్చే ఏడాది మార్చిలోపు మరో నాలుగు రాకెట్ల ద్వారా మిగతా 72 ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి పంపనున్నారు.





మునుగోడు ఉప ఎన్నికపై

మరిన్ని వార్తలు 4,5,7 పేజీల్లో




## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంగతి అధిష్టానం చూసుకుంటది : ఉత్తమ్

పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏం మాట్లాడినా అధిష్టానం చూసుకుంటుందని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇది ఏఐసీసీ పరిధిలోని విషయం అని చెప్పారు. ఓ వైపు మునుగోడు బైపోల్, మరోవైపు రాహుల్ గాంధీ పాదయాత్ర ఉన్నాయని.. ఈ సమయంలో కాంట్రవర్సీ విషయాలపై తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయనని చెప్పారు. తనది నల్గొండ జిల్లా అయినంత మాత్రాన స్పందించాల్సిన అవసరం లేదన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలవబోతున్నారని ఆ విషయం గురించి మాట్లాడదామని ఎంపీ ఉత్తమ్ కుమార్ అన్నారు. ఎవరు ఏం మాట్లాడినా మునుగోడు ప్రజలు పట్టించుకోరని చెప్పారు. 8 ఏళ్లుగా బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు మునుగోడు ప్రజలకు ఏం చేశాయని ప్రశ్నించారు. మునుగోడు ప్రజలు ఈసారి కాంగ్రెస్ కు అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీజేపీకి కటీఫ్ చెప్పాక ఆ పదవెందుకు.. నితీశ్ కు పీకే ప్రశ్న



బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మధ్య గతకొంతకాలంగా మాటల యుద్ధం నడుస్తోంది. ఇద్దరూ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. నితీశ్ కుమార్‌కు బీజేపీతో ఇంకా సంబంధాలు ఉన్నాయంటూ ప్రశాంత్ కిషోర్ ఇటీవల ఆరోపించగా, పబ్లిసిటీ కోసం ప్రశాంత్ కిషోర్ చాలా మాట్లాడతా దంటూ నితీశ్ ఎద్దేవా చేశారు. ఈనేపథ్యంలో ఇవాళ నితీశ్ ను టార్గెట్ చేస్తూ ప్రశాంత్ కిషోర్ ఓ ట్వీట్ చేశారు. నిజంగా నితీశ్ కుమార్ బీజేపీతో తెగదెంపులు చేసుకొని ఉంటే జేడీయూ ఎంపీ హరివంశ్ నారాయణ్ సింగ్ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఇంకా ఎందుకు కొనసాగుతున్నారని ప్రశ్నించారు. మీరు నిజంగా బీజేపీని వదిలేసి ఉంటే.. ఆ పదవికి హరివంశ్‌తో రాజీనామా చేయించాలన్నారు. రాజీనామాకు హరివంశ్ ఒప్పుకోకపోతే చర్యలు తీసుకోవాలని ప్రశాంత్ కిషోర్ ట్విట్టర్ వేదికగా నితీశ్ కు సూచించారు. ఎప్పుడూ రెండు పడవల్లో ప్రయాణం చేయొద్దని నితీశ్ కు ప్రశాంత్ కిషోర్ సలహా ఇచ్చారు. ఎన్డీఏతో తెగదెంపులు చేసుకున్న నితీష్..ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి బీహార్ లో కొత్త సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 21 నాటికి నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టి 17 సంవత్సరాలు అయ్యింది. ఇందులో14 ఏళ్లు బీజేపీతోనే ఆయన ప్రభుత్వాన్నినడిపారు.


దీపావళి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

**వార్త మిర్రర్ న్యూస్ ఛానల్**

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

919949222450

# సర్పంచ్ మృతికి సంగీభావం తెలిపి ఆర్థిక భరోసా అందించిన నాయకులు

వార్త మిర్రర్,కోరుట్ల,22 : గత కొన్ని రోజుల క్రితం మూలరాంపూర్ సర్పంచ్ సుంచు సంతోష్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం దీనికి ఆయన కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న కోరుట్ల టీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ, జడ్పీటీసీ, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మరియు సర్పంచులు ఎంపీటీసీలు,సింగిల్విండో చైర్మన్లు వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయంగా 50000/- (యాభై వెయిల రూపాయలు) ఇవ్వడం జరిగింది.ఇట్టి విషయంలో మొన్న ప్రతిపక్ష నాయకులు ఎం ఎల్ సి జీవన్ రెడ్డి, మరియు కృష్ణ రావు, శవరాజకీయం చేయడం కరెక్ట్ కాదు మా నియోజకవర్గ లో సర్పంచులకు గాని ఎంపీటీసీలకు గాని పి ఏ సి ఎస్ చైర్మన్లకు గాని మా పార్టీ కార్యకర్తలకు గబి ఎటువంటి బిల్లుల సమస్య గాని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, దగ్గరుండి తొందరగా వచ్చేలా చూస్తున్నారు. అదే విధంగా మరో ప్రతిపక్ష బీజేపీ నాయకులు jn వెంకట్, శవ రాజకీయాల పై మాట్లాడటం బంద్ చేసి మీరు మొదట మీ ఎంపీ ధర్మపురి అరవింద్,కి మీరు కేంద్రంలో ఉన్న మీ బీజేపీ ప్రభుత్వం నుండి15వ ఆర్థిక సంఘం నిధులు గత 07 నెలలుగా పెండింగ్లో ఉన్నవి అవి త్వరగా వచ్చేటట్లు ఎంపీ అర్వింద్,తో మాట్లాడి వచ్చేలా చూడండి అంతే గాని అడ్డగోలు విమర్శలు చేస్తూ సర్పంచు మృతి పై శవ రాజకీయాలు మానలని కోరారు.ప్రజలు ఇప్పటికే మిమ్మల్ని తిరస్కరించిన విషయం పరిగణించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ జిల్లా కన్వీనర్ చీటి వెంకట్రావు,సర్పంచులు,ఎంపీటీసీలు,సింగిల్విండో చైర్మన్లు,మరియు తదితరులు పాల్గొన్నారు



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



రంగారెడ్డి అర్బన్ వార్తా మిర్రర్ అక్టోబర్ 22 : నవంబర్ మూడో తేదీన జరిగే మునుగోడు ఎలక్షన్ల ని పురస్కరించుకొని ఎల్బీనగర్ పరిధిలో ఉన్న ఓటర్లను కలిసేందుకు అనంతుల రామ్ రెడ్డి గార్డెన్స్ నందు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి దశరథసాగర్ ఒక ప్రకటనలో తెలియజేశారు అధికార పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా కమలం జెండా ఎగరం తధ్యమని దశరథ సాగర్ అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కే లక్ష్మణ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పాల్గొంటున్నారు అని దశరథ తెలియజేశారు ఎల్బీనగర్ పరిధిలోని బిజెపి నాయకులు అందరూ పాల్గొని ఈ యొక్క సమ్మేళనం ను విజయవంతం చేయాలి అని కోరారు

## బూడిద బిక్షమయ్య గౌడ్ని సన్మానించిన టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : బీసీ సామాజిక వర్గం కి న్యాయం జరగాలని భారతీయ జనతా పార్టీని తిరస్కరించి బీసీ సామాజిక వర్గానికి అభ్యున్నతికి బీసీలకున్యాయం జరగాలంటే కెసిఆర్ వల్లనే సాధ్యమని తెలంగాణ టిఆర్ఎస్ పార్టీలోకి విచ్చేసిన బూడిద బిక్షమయ్య గౌడ్ ని ఘనంగా సన్మానించిన టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఆల్ ఇండియా యునైటెడ్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీ మ్యాడమ్ బాబురావు

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 22: ఈ రోజు ఆల్ ఇండియా యునైటెడ్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీ మ్యాడమ్ బాబురావు అధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా పద్మశాలీల సమస్యలపై మంత్రి గారికి మెమోరాండం ఇయడం జరిగింది ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు కంది శ్రీ రాములు వనం రమేష్, ఎలిగేటి గోపి బొమ్మ రఘురాం నర్సింగ్ రావు శంకర్ పగిడి మర్రి హరి కౌకుంట్ల రవి తేజ కొత్త జగన్ శ్రీపతి సతీష్ తదితరులు పాల్గొన్నారు



## మహిళ బిల్డింగ్ను పరిశీలించిన బిఎన్రెడ్డి మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్గౌడ్

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 22 : ఈరోజు బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ లోని మహిళ బిల్డింగ్ ను సందర్శించి పరిశీలించారు.బిల్డింగ్ నిర్మాణం పూర్తి అయిన మౌలిక సదుపాయాలు కరెంట్,టైల్స్, ఫ్యాన్స్ వంటివి పూర్తి కాలేదని తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు.దీపావళి పండుగ తరువాత పెండిగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తామని అధికారులు చెప్పారని మాజీ కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంలో పద్మ, భార్గవి, అర్చన,అరుణ,లావణ్య,ఉమారాణి,గాయత్రి,మమత,జ్యోతి తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులకు తడి మరియు పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన

వార్త మిర్రర్, కోరుట్ల 22 : స్వచ్ఛ సర్వేక్షన్ భాగంగా స్వచ్చత కే దో రంగ్ హరాగీల సూఖానీల ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు తడి మరియు పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలోసానిటరీ ఇన్స్పెక్టర్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, సి ఓ, మరియు మున్సిపల్ సిబ్బంది,స్కూల్ ల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు, పాల్గొనడం జరిగింది



## చాకలి జంగమ్మకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత: జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : కల్వకుర్తి నియోజకవర్గం లో రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన చాకాలి జంగమ్మ కాళ్లు ఇన్ఫెషన్ కావటంతో హస్తినాపురం సిగ్నల్ దగ్గర మమతా హాస్పిటల్ లో ఆపరేషన్ చేర్చటం జరిగింది సకాలి జంగమ్మ కు ఎంపిటీసీ శ్రీనివాస్ ద్వారా సమాచారంతో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయం గ్రామస్తులు మోకురాల అశోక్ గౌడ్ ద్వారా బాధిత కుటుంబానికి రు 5000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది అదేవిధంగా డాక్టర్ తో మాట్లాడడం జరిగింది వీరబ్రహ్మం బుచ్చిబాబు.భాస్కర్ గౌడ్, చాకలి కృష్ణ దశరథ,పాల్గొన్నారు

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కి ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు అభిమానులు ప్రజలు



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఐక్యత ఫౌండేషన్ అభిమానులు కార్యకర్తలు ప్రజలు వారు చేసిన సేవను గుర్తించుకుని వారు ఇలా సంభాషించారు కార్యకర్తలు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అనతి కాలంలోనే నియోజకవర్గలోని సబ్బండ వర్గాల ప్రజల మనసు గెలుచుకున్న స్నేహశీలి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యతా పౌండేషన్ ద్వారా గ్రామగ్రామాన అభివృద్ధి పనులు శనివారం మధ్యరాత్రి అమెరికా నుండి స్వదేశానికి విచ్చేసిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి అపూర్వ ఘన స్వాగతం పలకడానికి. దాదాపు అరవై కార్లలో మూడు వందల మంది కార్యకర్తలు. ఆయన అభిమానులు. ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు తరలివెళ్లారు అభిమానులు కార్యకర్తలు ఐక్యతా పౌండేషన్ సభ్యులతో కిక్కిరిసిన శంషాబాద్ ఎయిర్పోర్టు విమానాశ్రయం శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి బయటికి విచ్చేసిన రాఘవేందర్ రెడ్డి ని చూడగానే .ఆయన అభిమానుల్లో పట్టలేని సంతోషం రాఘవేందర్ రెడ్డి జిందాబాద్ ఆయన నాయకత్వం వర్ధిల్లాలి అంటూ మార్మోగిన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రాఘవేందర్ రెడ్డి ని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించిన .ఆయన అభిమానులు కార్యకర్తలు ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు పేరు పేరునా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న రాఘవేందర్ రెడ్డి చిన్నతనంలోనే ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత విద్యనభ్యసించి అమెరికా దేశంలో ఉన్నత ఉద్యోగం సాధించి అనతి కాలంలోనే అమెరికా దేశంలో వ్యాపారాలు ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగరు రాఘవేందర్ రెడ్డి ఏ దేశ మేగినా ఎందుకాలిడినా ఏ పీఠమెక్కినా ఎవ్వరూ ఎదురైన పొగడర నీ తల్లి భూమి భారతిని నిలుపరా నీ జాతి నిండు గౌరవము నిర్వచనానికి చక్కటి నిదర్శనమే రాఘవేందర్ రెడ్డి అమెరికాలో ఉన్నా కానీ తన దేశం రాష్ట్రమూ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని నిరంతర కాంక్షిస్తూ ఉండే వారు ఆ దిశగా అమెరికా నుండి వచ్చిఐక్యతా పౌండేషన్ ద్వారా విద్య.వైద్యం.ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు కల్వకుర్తి నియోజకవర్గంలో. ఇప్పటికే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు ప్రజల మనసు చూరగొన్న మహా గొప్ప సహృదయ శాలీ స్నేహశీలి ఆపద ఉందంటే నేనున్నానని భరోసా. కల్పిస్తున్న మంచి మనసున్న నేత ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రానున్న రోజుల్లో మంచి మనసున్న రాఘవేందర్ రెడ్డి మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షిద్దాం

## సర్పంచ్ సంతోష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్రావు

### సంతోష్ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలి

వార్త మిర్రర్, కోరుట్ల 22 : ఇబ్రహీంపట్నం మండలం ములరాంపూర్ గ్రామ సర్పంచ్ సంతోష్ కుటుంబాని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ సర్పంచ్ సంతోష్ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వల్ల గ్రామల్లో ప్రజా ప్రతినిధులు ప్రాణాలు కోల్పోతున్నారు అని అన్నారు. ధనిక రాష్ట్ర%శీ% బంగారు తెలంగాణ అని గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి ఎందుకు గ్రామ పంచాయితీ లో చేసిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదు అని అన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే ప్రతి పల్లె అబివృద్ధి చెందాలని జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు.వీరితో పాటు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.గూడ శ్రీకాంత్ రెడ్డి .మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్కిడి నర్సక్క. ఇబ్రహీంపట్నం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుదిగామ గంగాధర్. కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు.శ్రీనివాస్ రెడ్డి .కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం. కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షుడు ఎండీ. నయీమ్.కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షుడు ఏలేటి మహిపల్ రెడ్డి.కోరుట్ల. గోపాల్.తదితరులు ఉన్నారు.



## కట్ట మైసమ్మ దేవాలయానికి 3.00.000 రూపాయలు ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి



### లక్ష రూపాయల చెక్కును అందజేసిన సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో సురేష్ సముద్రం చెరువు కట్ట పైన వెలసిన కట్ట మైసమ్మ దేవాలయ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ సహకారం ఆమనగల్ పట్టణంలోని సురసముద్రం చెరువు కట్టపై వెలసిన కట్టమైసమ్మ దేవాలయాన్ని దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గత నెలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించి గుడి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు ఒక లక్ష రూపాయలను దేవాలయ కమిటీ సభ్యులకు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి చెక్కు ద్వారా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మొక్తాల వెంకటయ్య యాదయ్య, వెంకటేష్ ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, సత్యం,కొండల్, రమేష్ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఖానాపూర్ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో గవర్నమెంట్ స్కూల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఘనంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు 112 మంది విద్యార్థులకు స్కూల్ డ్రెస్ లో పంపిణీ ఉప్పల ట్రస్ట్ అధ్వర్యంలో 112మంది ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వేంకటేశ్ ఎంపీపీ నిర్మళ శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి , శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్ ,గ్రామ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి,వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పంపిణీ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా వుంటుందని తెలియజేసారు ట్రస్ట్ ద్వారా గూడు లేని నిరుపేద ప్రజలకుఅనేక మంది ఇంటి నిర్మాణాలు అలాగే నిరుపేద విద్యార్థులకు చదువును అందించడం, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమలు చేపడుతున్నామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, తలకొండపల్లి సర్పంచు లలిత జోతయ్య , తుమ్మలకుంట తండా సర్పంచు లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, సింగిల్ విండో మెంబర్ యాదయ్య గౌడ్, దేవుల నాయక్ ,స్కూలు ప్రధానోపాధ్యాయులు శంకర్ , ఉపాధ్యాయులు కన్నా రెరెడ్డి దామోదర్ దేవిడ్ గోపాల్ ,శారదా దేవి, లక్ష్మి తులసి, ఉప్పల ట్రస్టు సభ్యులు ఆంజనేయులు గౌడ్ , శ్రీను, శివాజీ రవి , కుర్ర కృష్ణ, గోపాల్, మల్లేష్ విజయ్ లక్ష్మి రెడ్డి గోవర్ధన్ రెడ్డి జైపాల్ రెడ్డి గ్రామస్తులు యువకులు పెద్దలు వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు



## స్త్రీ నిధి రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### కడ్తాల్ ఎంపీపీ కమ్లిమోత్య నాయక్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని ఎంబీఏ గార్డెన్ లో మండల మహిళ సమైక్య వారు ఎస్ జి హెచ్ బ్యాంక్ లింకేజ్ మరియు శ్రీనిధి రుణాల పంపిణీ నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతథిగా కల్వకుర్తి శాసన సభ సభ్యులు శ్రీ గుర్క జైపాల్ యాదవ్ హాజరు కావడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కడ్తాల్ ఎంపీపీ కమ్లిమోత్య నాయక్, జడ్పిటిసి దశరథ్ నాయక్,పి.డి ప్రభాకర్, మరియు మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు జోగు వీరన్న, ఏఎంసి అధ్యక్షులు గంప వెంకటేష్, కడ్తాల్ మండల ఎంపీటీసీ సభ్యులు,సర్పంచ్లు , సీనియర్ తెరాస నాయకులు మరియు మండల అధికారులు ఎస్ జి హెచ్ మెంబెర్స్ పాల్గొనడం జరిగింది



# వాతావరణ మార్పులపై విద్యార్థులకు అవగాహన సదస్సు: అక్కల రమేష్ అసిస్టెంట్ పియు మేనేజర్

రేగొండ : వార్త మిర్రర్ : వాతావరణంలో పెను మార్పుల వల్ల ఉష్ణోగ్రత ఎక్కువగా భూమిపై పడే అవకాశం ఉందని అక్కల రమేష్ అన్నారు. శనివారం రోజున జగ్గయ్యపేట గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అక్కల రమేష్ పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయం సాగులో విచక్షణ రహితంగా పురుగుమందులు వాడడం వల్ల వాతావరణం కలుషితమై వాతావరంలో పెను మార్పులు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని సూచించారు, రైతులందరూ పురుగుమందు పిచికారిలో తగు జాగ్రత్తలైన (పి పి ఈ) వాడాలని ఇట్టి విషయంపై తల్లిదండ్రులకు విద్యార్థులు సూచనలు ఇవ్వాలని అన్నారు, అదేవిధంగా ఈ విష రసాయనాల ప్రభావాల వల్ల కలుషితమైన ఆహారం తినడం వల్ల చిన్న వయసులో వివిధ రకాలైనటువంటి వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతున్నారని సూచించారు. వీటికి బదులుగా రసాయనిక పురుగుమందులు బదులుగా జీవ రసాయనాలను ఉపయోగించాలని అన్నారు. గ్రామంలో



పూర్వవీధుల్లో ర్యాలీగా చేస్తూ రైతులకుఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం కుమారస్వామి, కల్పన, సికిందర్, రవీందర్, రాజేందర్ రెడ్డి,మారి క్షేత్ర సదుపాయ కర్త లు గజ్జెల దీప, తోటకూర సుజాత, పల్నాటి రాంబాబు, లాంచని రమాదేవి. తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



రేగొండ: వార్త మిర్రర్ : నిజాం సర్కార్ ను వణికించిన పోరాట యోధుడు కొమరం భీమ్ నీ ప్రతీ విద్యార్థి స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని రేగొండ మండలం రామన్న గూడెం తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి,సర్పంచ్ బానోత్ బీక్యా నాయక్ అన్నారు. కొమురం భీం 121 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కొమురం భీమ్ పోరాట పటిమ ఎనలేనిది అని జల్,జంగల్ జమీన్ అంటూ పేద ప్రజల పక్షాన నిలిచి తెలంగాణ ప్రజల పోరాట పటిమ ను యావత్తు ప్రపంచ వ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి వీరు మాత్రమే అన్నారు. విద్యార్థులందరికీ వారి జీవిత చరిత్రను తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో అటవీ శాఖ సెక్షన్ అధికారి కొప్పుల ప్రసాద్ రావు, గ్రామ కార్యదర్శి నవీన్, బిజెపి గిరిజన మోర్చా నాయకులు బానోత్ రాజేందర్ నాయక్,టీచర్ కుసుమ వెంకటేశ్వర్లు,గ్రామస్థులు వీర్యా నాయకు,జగన్ నాయక్,బాలు నాయక్,రవి నాయక్,వాగ్యా నాయక్,వెంకట్ నాయక్, పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను పరిశీలించిన సంస్థ చైర్మన్: కప్పాటి పాండు రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 22 : రంగారెడ్డి జిల్లా లో ప్రజలకు గ్రంథాలయ సేవలు చేరువ చేయాలన్న కే సి ఆర్, కే టి ఆర్ ఆలోచనలకు అనుగుణంగా జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులతోమంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో జిల్లాలోని గ్రామాల్లో పౌర పఠన మందిరాలు (పబ్లిక్ రీడింగ్ రూమ్స్) ఏర్పాట్లను స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్, సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్ తో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి ఈరోజు కందుకూరు మండలం మాదాపూర్, తిమ్మాపూర్ తుక్కుగూడ మున్సిపాలిటీ మరియు బాలాపూర్ మండలం శ్రీ శక్తి నగర్, ప్రశాంతి హిల్స్ పరిశీలించడం జరిగింది. తదనంతరం సంస్థ చైర్మన్ పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.గ్రామీణ యువతకు వారి జీవితానికి ప్రగతిబాట వేసేందుకు అపురూప విజ్ఞాన సంపద గ్రంథాలయం. చదువు మనిషి జీవితానికీ జీవనానికీ వెలుగునిస్తుంది. అయితే మనిషికి రెండు రకాల విద్యను నేర్పేది మాత్రం పుస్తకమే. జీవనోపాధిని ఎలా కల్పించుకోవాలో రెండోది సమాజంలో ఎలా జీవించాలో విద్యార్థుల్లో మనో వికాసాన్ని పెంపొందిస్తూ మనోబలాన్ని కూడా అందించేవి గ్రంథాలయాలు. గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞాన జాగృతి నేస్తాలు. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు దోహదపడతాయి. గ్రంథాలయాలు ముఖ్యమంత్రి గారి ఆలోచనలు అనుగుణంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులతో అధిక జనాభా కలిగిన గ్రామాలలో ప్రస్తుతం భవణం అందుబాటులో వున్నా లేక గ్రామ పంచాయతీ/కాలనీ సంక్షేమ సంఘం వాళ్ళు సమకూర్చిన వాటిలో నైనా ఆధునీకరించి పఠన సామాగ్రిని గ్రంథాలయ సంస్థ



ద్వారా సమకూర్చి ప్రారంభించడానికి ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఆధునీకరిస్తన్న పౌర పఠన మందిరాలను పరిశీలించడం జరిగింది అని పాండురంగా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ సర్పంచ్ మంద సాయిలు, ఉప సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, తిమ్మాపూర్ సర్పంచ్ జి. గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటీసి సభ్యులు పట్నాల ఈశ్వర్ గౌడ్, శ్రీ శక్తి నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సెక్రెటరీ వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పిచ్చిరెడ్డి, కందుకూరు MPO విజయలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది సత్యనారాయణ మమత తదితరులు పాల్గొన్నారు

# అంతర్ రాష్ట్ర ట్రాన్స్ ఫార్మర్ల దొంగల ముఠా అరెస్ట్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 22 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో వ్యవసాయ పొలా%ష%ల్లో బిగించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ట్రాన్స్ఫర్ కాపర్ వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను కోరుట్ల పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేసారు. శనివారం జగిత్యాల జిల్లా ఎస్పీ సింధు శర్మ నిందితులను కోరుట్ల ఠాణాలో మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సింగరాయకొండ గ్రామానికి చెందిన పల్లిపాటి ఏసుదాసు,మెదక్ జిల్లా శాలిపేటకు చెందిన నర్రా శ్రీధర్లు ముఠాగా ఏర్పడి జగిత్యాల జిల్లాతో పాటు నిజామాబాద్ ,సిద్ధిపేట జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడుతూ. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్ వైర్లను దొంగిలిస్తూ ఇతర ప్రాంతాల్లో పోగు చేస్తూన్నారు. ఇటీవల కోరుట్ల ప్రాంతంలో ట్రాన్స్ ఫార్మర్ వైర్లు చోరీలు జరగడంతో అప్రమత్తమైన కోరుట్ల ఎస్ఐలు చిర్ర సతీష్ ,శ్యామ్ రాజ్ ,కథలాపూర్ ఎస్ఐ రామచంద్రం,మేడిపల్లి ఎస్ఐ సుడీర్ రావు లు బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకొనే పనిలో పడడంతో శుక్రవారం రాత్రి సమయంలో మేడిపల్లి ఎస్ ఐ సుధీర్ రావు కొండాపూర్ గ్రామంలో పల్లి పాటి ఏసుదాసు,నర్రా శ్రీధర్ లను అదుపులోకి తీసుకొన్నారు. పట్టుకున్న వారిని విచారించడంతో వారు చేస్తున్న దొంగతనాలు భయటపడ్డాయని తెలిపారు. ఏసుదాసు,శ్రీధర్లు జల్సాలకు అలవాటు పడి ఉదయం వేళల్లో మోటర్ సైకిళ్లపై గ్రామల్లో రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో ట్రాన్స్ ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్ వైర్ చోరీచేస్తున్నట్లు,దీంతో వచ్చిన డబ్బులను జల్సాలకు వినియోగిస్తున్నట్లు నిందితులు తెలిపినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుండి



రూ 20 లక్షలు విలువ గల 3.2 టన్నుల కాపర్ వైర్ ,ఒక ద్విచక్ర వాహనం,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన కోరుట్ల ఎస్సై చిర్ర సతీష్ ,శ్యామ్ రాజూ,మేడిపల్లి ఎస్సై సుధీర్ రావు, కథలాపూర్ ఎస్ఐ రామచంద్రం గౌడ్,సిబ్బంది మహమ్మద్ హకీమ్,పురుషోత్తం,చంద్రశేఖర్లను ఎస్పీ సింధు శర్మ ,మెట్ పల్లీ డీఎస్పీ రవీందర్ రెడ్డి ,కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు, అభినందించారు. యువత జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ జీవితాలు నాశనం చేసుకోవడద్దని జగిత్యాల జిల్లా ఎస్పీ సింధు శర్మ సూచించారు.

# రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట

## హెూంమంత్రి మహ్మద్ అలీ

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో సంస్థాన్ నారాయణపూర్ లో సర్పంచ్ శ్రీహరి గారితో ఎన్నికల ప్రచారంలో పాల్గొని హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు రంజాన్ పండగలను అధికారికంగా నిర్వహిస్తూ ముస్లింల సంప్రదాయాలను ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డల వివాహాలకు లక్ష 16 నగదు సహాయం అందిస్తున్నామని మైనారిటీలకు న్యాయపరమైన విద్యను అందించాలనే లక్ష్యంతో గురుకులాల పాఠశాలలను ప్రభుత్వం నెలకొల్పిందని గుర్తు చేశారు నియోజకవర్గానికి మసీదుల మరమ్మతులకు పీర్ల కొట్టాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఇమామ్, మౌజన కు నెలనెలా గౌరవ వేతనం అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అన్నారు



# ఆదర్శవంతమైన హైదర్ నగర్ డివిజన్ గా తీర్చిదిద్దడానికి నా వంతు శాయ శక్తుల కృషి చేస్తా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

వార్త మిర్రర్ అక్టోబర్ 22 కూకట్పల్లి నియోజకవర్గం : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నందమూరి నగర్ కాలనీ లో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు, ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ నందమూరి నగర్ కాలనీ లో సి సి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి నా వంతు శాయ శక్తుల కృషి చేస్తానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అదే విదంగా పనులలో జాప్యం లేకుండా, త్వరితగతిన సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, వర్క్ ఇన్స్పెక్టర్ మరియు కాంట్రాక్టర్కు తగు సూచనలు చేసిన నార్నె శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇనస్పెక్టర్ మహదేవ్,తెరాస నాయకులు ఖదీర్, అశ్రఫ్, యాసిన్, షరీఫ్, ఇమ్రాన్, నక్క శ్రీనివాస్, షారుఖ్, అనీల్, జుబెద, బెజాన్సీ తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో మరణించిన తండ్రి కొడుకుల మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

### ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం తుమ్మలకుంట తాండకు చెందిన రామావత్ బాల్య వారి కుమారుడు రేవంత్ ఇద్దరు రోడ్డు ప్రమాదంలో పరమపదించారు వారి పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానాని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు బరోసా కల్పించారు



## రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం పరిధిలోని తుమ్మలకుంట తాండకు చెందిన రామావత్ బాల్య నాయక్ వారి కుమారుడు రేవంత్ ఇద్దరు శుక్రవారం రోడ్డు ప్రమాదంలో పరమపదించారు వారి పార్థివ దేహాలకు ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటా మాని భరోసా కల్పించారు ఫౌండేషన్ సభ్యులు కొండల్ చంద్రశేఖర్ రాహుల్ నాయక్ సర్పంచ్. శ్రీనునాయక్. లక్ష్మణ్ నాయక్ వీరన్నపల్లి సర్పంచు. లింగంగౌడ్ పాటు తదితరులున్నారు



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : మొగుళ్ళపెల్లి మండల కేంద్రానికి చెందిన చిన్ననాటి మిత్రుడు కలసి చదువుకున్న స్నేహితుడు మండల కేంద్రానికి చెందిన ఎమ్. డి. హిమావలి కుమారుడు ఎమ్.డి. రజాక్ అనారోగ్యంతో మరణించగా . అతని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ.. చిన్ననాటి నుంచి కలసి ఉన్న స్నేహితులు ఆయన కుటుంబానికి 1985-86వ పదవ తరగతి బ్యాచ్ 24.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో చుక్క బాలరాజు, గుత్తికొండ నారాయణ, పులి వెంకట్ రెడ్డి, , పుల్ల మల్లయ్య, ఎమ్. డి.రఫీక్ జన్ను నర్సింహ స్వామి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సదర్ పండుగకు లక్ష వెయ్యినూట 11 రూపాయలు ఇచ్చిన అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి శ్రీ కృష్ణ యాదవ్ సంగం అధ్వర్యంలో జరగనున్న సదర్ సమ్మేళనం కి అమంగల్ యాదవ్ సంగం అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ 101111 రూపాయలు ఇవ్వడం జరిగింది వారికి శ్రీ కృష్ణ యాదవ్ సంగం తరపున ధన్యవాదాలు



## ఘనంగా కొమురం భీం జయంతి

పరకాల : వార్త మిర్రర్ : కొమురం భీం జయంతిని పురస్కరించుకుని పరకాల శాసన సభ్యులు . చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను అధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు నాయకులు పాల్గొని, కొమురం భీం చిత్రపటానికి పూలమలలువేసి ఘనంగా నివ్వాలర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన అలుపెరుగని వీరుడు గిరిజనుల ఆరాధ్య దైవమని స్వర్గీయ. కొమురం భీం గారని అన్నారు. అడవి బిడ్డల హక్కుల కోసం నిజాం సైన్యంతో కోట్లాడిన గోండు బొబ్బిలి కొమురం భీం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నామినేటెడ్ చైర్మన్లు, పరకాల పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మునుగోడులో ముదిరాజ్ అభ్యర్థికి ప్రచారం నిర్వహించిన లోకనబోయిన రమణ ముదిరాజ్



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎక్కువ ఓటు బ్యాంకు ఉన్నందున యావత్ ముదిరాజ్ ల తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన వెంకటేష్ ముదిరాజ్ ట్రాక్టర్ నాగళ్ల గుర్తు తరపున ప్రచారంలో బాగంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి చౌరస్తాలో ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం మెయిన్ రోడ్ లో ఉన్న అన్ని వ్యాపార సముదాయాల్లో షాపుల్లో తిరుగుతూ బడుగు బలహీన వర్గ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి యొక్క నాగళ్ల గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించినారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొడుగు వెంకటేష్ ముదిరాజ్, టిఆర్ఎమ్మెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కోట్ల పుష్పలత ముదిరాజ్, మధులత, లింగస్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు



## మునుగోడు ఉప ఎన్నిక స్వతంత్ర అభ్యర్థుల కూటమిగా ఏర్పాటు : ఒకే గుర్తుకు ప్రచారం

### కందండి మణిపాల్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నిక స్వతంత్ర అభ్యర్థులంతా కలిసి కూటమిగా ఏర్పాటు చేశారు స్వతంత్ర అభ్యర్థులు అందరూ కలిసి ఒకే గుర్తుకు ప్రచారం చేయనున్నట్లు ప్రకటించారు స్వతంత్ర అభ్యర్థుల మంతా కలిసి టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ డబ్బు మద్యం పంపకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరుస్తామని అన్నారు 25 మంది స్వతంత్ర అభ్యర్థుల ఏకతాటిపై ప్రచారం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థులు10 మంది పాల్గొన్నారు



## మునుగోడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : మునుగోడు నియోజకవర్గం నారాయణపూర్ మండల్ జనగాం గ్రామంలో 4 వ బూత్ మరియు 104 వ బూత్ లలోని ప్రచారం లో పాల్గొన్న ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి తలకొండపల్లి మండల్ రైతు కమిటీ అధ్యక్షుడు పద్మ నరసింహ, డైరెక్టర్ నుకం శేఖర్, ఎంపిటిసి రాములమ్మ, వార్డ్ మెంబర్ గడ్డం నరేష్, కళ్ళు రాజేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజయ్య, మల్ రెడ్డి ,భీష్మ చారి, ఆసియా బేగం, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు



## మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు

మిర్యాలగూడ వార్తమిర్రర్ : మునుగోడు జరుగు ఉప ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఓట్లు వేసి గెలిపించ వలసినదిగా తెలంగాణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్ రాజగోపాల్ రెడ్డి తన స్వలాభం కోసం పార్టీ మారి రాజీనామా చెయ్యడం తో వచ్చిన ఈ ఉప ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించు కో వలసిందిగా ప్రజలను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరవది లక్ష్మీనారాయణ, నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, యమ యాదగిరి, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు గుండా నాగరాజు, రవి కుమార్, రేపాల రమేష్ పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితునై. టిఆర్ఎస్ లో చేరా

### ఎండి రహీమ్ షరీఫ్

యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితునయ్యానని అన్నారు నేను పుట్టిన ఈ గడ్డకు అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని వైయస్సార్ పార్టీకి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి పదవికి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరానని అన్నారు మైనార్టీ సోదరి సోదరులని కలుపుకొని మునుగోడులో కారు గుర్తును గెలిపిస్తామని అన్నారు

# మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

రంగారెడ్డి అర్బన్ వార్తా మిర్రర్ అక్టోబర్ 22 : మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం తధ్యమని నల్గొండ పార్లమెంట్ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు, ఈరోజు చౌటుప్పల్ మండలం మందల గూడెం గ్రామంలో జరిగిన రోడ్ షో కార్యక్రమంలో ఉత్తంకుమార్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు మునుగోడు నియోజకవర్గానికి పూర్వ వైభవం రావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డిసిసి మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి, ఇంచార్జ్ షాబాద్ దర్శన్ లు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వీరితోపాటు నల్ల గోవర్ధన్ రెడ్డి, చప్పిడి దామోదర్ రెడ్డి, బోరం వెంకట్ రెడ్డి, యాట నాగరాజు, యాట ముత్యాలు, నీళ్ల రామస్వామి, పగిళ్ల మల్లమ్మ, పగిళ్ల పద్మా రెడ్డి, యాట గోవర్ధన్, యాట నరసింహ, చప్పిడి పద్మ, యాట మంజుల, నేఊరి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# రంగులు మార్చే ఊసరవెల్లి దాసోజు శ్రావణ్

### నమ్మిన పార్టీని నటేట ముంచే రకం

### ఐరన్ లెగ్ కి సిద్ధాంతాలు ఎలా తెలుస్తాయి.

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 22 ఈరోజు మునుగోడు నియోజకవర్గంలో ప్రచారంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ దాసోజు శ్రావణ్ బిజెపి పార్టీని వీదీ వెళ్లడం బిజెపి పార్టీకి మంచిది అతను ఐరన్ లెగ్ అని ప్రజారాజ్యం టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి మ్మలా టిఆర్ఎస్ లోకి ఈ దాసోజు శ్రవణ్ ఏ పార్టీలో చేరితే ఆ పార్టీ అధికారంలోకి రాదు అనేది నగ్నసత్యాలుగా గత చరిత్ర చెబుతున్నది. ఇతను ఒక ఐరన్ లెగ్ గా మారాడు.దాసోజు శ్రవణ్ మొదట సత్యం కంప్యూటర్స్ లో హెచ్ఆర్ మేనేజర్ గా పనిచేశారు. అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన సత్యం కంప్యూటర్ కుప్పకూలింది. 2009 ప్రజారాజ్యం పార్టీ లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ప్రజారాజ్యం పార్టీ అధికారంలోకి రాలేదు పార్టీనే నామరూపాలు లేకుండా పోయింది 2014 లో టిఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. ఈయన పార్టీలో కొనసాగి ఉంటే 2014లో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది కాదు. ఈయనకు టికెట్ ఇవ్వకపోవడం కారణంగా టిఆర్ఎస్ ని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. పాపం కాంగ్రెస్ చచ్చింది టిఆర్ఎస్ బతికింది. 2014 లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి. ఐరన్ లెగ్ దాసోజు శ్రవణ్ కారణంగా తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు. తదనంతరం గెలిచిన ఎమ్మెల్యేలంతా టిఆర్ఎస్ లో చేరిపోయారు.2018 లో కాంగ్రెస్ పార్టీ ఈసారైనా అధికారంలోకి వస్తుంది అనుకుంటే ఐరన్ లెగ్ వల్ల రాలేదు. 2022 కాంగ్రెస్ను వదిలి బిజెపిలో చేరారు. శని గ్రహం, ఐరన్ లెగ్ శ్రావణ్ ఉంటే బిజెపి కూడా సత్యం కంప్యూటర్స్, ప్రజారాజ్యం, టిఆర్ఎస్, కాంగ్రెస్ల మాదిరే నష్టపోయే ఉండేది. పీడ వదిలినందుకు బిజెపి వాదులంతా సంతోషిస్తున్నారు ఇక రాబోయే ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీని కుప్ప కూల్చడానికే ఈ ఐరన్ లెగ్ ఆ పార్టీలోకి వెళ్లారు.లిఐరన్ లెగ్ చరిత్ర ఎలా ఉందో తెలిసిందిగా టిఆర్ఎస్ తర్వాత బీఎస్పీ షర్మిల పార్టీ ఎంఐఎం మిగిలే ఉన్నాయి ఈయన కోసం.శ్రావణ్ ఎంఐఎం లో చేరితే బిజెపి వాదులంతా సంతోషిస్తారు ఎందుకంటే ఈయన గారు ఐరన్ లెగ్ కనుక. టిఆర్ఎస్ ఓడిపోవడం ఖాయం

# ఓటమి భయంతోనే టీఆర్ఎస్ పార్టీ కిరాయి మూకలతో బీజేపీ నేతలను అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది

### మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



వార్త మిర్రర్ అక్టోబర్ 22 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : చౌటుప్పల్ మండలంలోని జైకేసారం, నేలపట్ల, కుంట్లగూడెం, మందలగూడెం గ్రామాలలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే, చౌటుప్పల్ మండల ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్ పాదయాత్ర చేపట్టారు. జైకేసారం గ్రామంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ని టీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడాన్ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తీవ్రంగా ఖండించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే టీఆర్ఎస్ పార్టీ కిరాయి మూకలతో బీజేపీ నేతలను అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది.నాయకుల్ని కొనగలరు కానీ ప్రజలను కొనలేరు. హుజురాబాద్ తీర్పు మునుగోడు లో కూడా రిపీట్ అవుతుంది. సర్వేలన్ని బీజేపీ గెలుస్తుందని చెప్తున్నాయి. అందుకే ఎమ్మెల్యేలు, మంత్రులు మునుగోడులో తిరుగుతున్నారు. టీఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపును ఆపలేరు అని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూసుకుంట్ల గెలుపు.. మునుగోడు అభివృద్ధికి మలుపు

### దేశంలో ఎక్కడైనా ప్రజా ప్రతినిధి చని పోతే ఉప ఎన్నిక వస్తె, మునుగోడులో మాత్రం అమ్ముడు పోవడం ఉప ఎన్నిక

### డబ్బును నమ్ముకుని రాజకీయం చేసేది బిజెపి

### దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



నాంపల్లి అక్టోబర్ 22 వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల గెలుపు ... మునుగోడు అభివృద్ధి కి మలుపు అని టీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం నాంపల్లి మండలం చిటెంపాడ్ గ్రామంలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల కు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గోన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడైనా ప్రజా ప్రతినిధి చని పోతే నో లేక ఇంకా పెద్ద పదవులకు ప్రమోట్ అయితేనే ఉప ఎన్నికలు వస్తె, మునుగోడు లో మాత్రం ప్రజా ప్రతినిధి అమ్ముడు పోవడం ద్వారా ఉప ఎన్నిక వచ్చిందని అన్నారు.డబ్బు కోసం అమ్ముడు పోయిన దొంగ రాజగోపాల్ రెడ్డి అని అయన మాట్లాడే మాటలు అన్నీ జూఠా మాటలు అని హెద్దేవా చేశారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసింది మునుగోడు ప్రజల కోసం కాదు కుటుంభ అభివృద్ధి కోసమే అని ఆయన ఆరోపించారు.జరుగబోయే ఉప ఎన్నికల లో పోటీ పార్టీల మధ్య కాదు అని, రాజగోపాల్ అహంకారానికి మునుగోడు ప్రజల ఆత్మ గౌరవానికి మధ్య పోటీ గా అభివర్ణించారు.డబ్బును నమ్ముకుని రాజకీయం చేసేది బిజెపి అయితే చేసిన సంక్షేమ పథకాలు చెప్పి రాజకీయం చేసేది టీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రం లో ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షల కోట్ల తో చేసిన అభివృద్ధి , సంక్షేమ పథకాలకు తమ వాటా క్రింద ఒక్క రూపాయి ఇవ్వడం చేతకానీ మోడీ కి తెలంగాణ లో ఉప ఎన్నిక తీసుకురావడానికి రాజగోపాల్ రెడ్డి ని కొనడానికి మాత్రం 18 వెల కోట్లు ఇచ్చారని ఆయన తీవ్ర స్థాయి లో దుయ్యబట్టారు. నీతి అయోగ్ చెప్పినా ఒక్క రూపాయి ఇవ్వకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశం అంతా అడుగుతుంటే మోడీ కాళ్ళ కింద మట్టి కదులుతుందన్నారు. అందుకే కేసీఆర్ పై మోడీ కక్ష పెట్టుకున్నాడన్న ఆయన సంతలో గొడ్డును కొన్నట్లు రాజగోపాల్ రెడ్డి ని కొన్నాడని ఆరోపించారు. తన పీఠం కదులుతుందనే మోడీ కుట్ర పూరితంగా మునుగోడు కు ఎన్నికలు తెచ్చారన్నారు..మునుగోడు లో కారు గుర్తు కు ఓటేసి బీజేపీ కి దిమ్మ తిరిగే షాక్ ఇవ్వాలని ప్రజలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కోరారు.మునుగోడు నుంచే బీజేపీ పతనం ప్రారంభం అవుతుందని తెలిపారు. 24 గంటల కరెంట్ కావాలా ..బావులకలకు మీటర్ కావాలో ప్రజలు ఆలోచించాలి అని ఆయన అన్నారు.బావుల కాడికి మీటర్ లు తెచ్చే బిజెపి నీ మీటర్ లోతులో పాతి పెట్టాలి అని ఆయన కోరారు.ఓట్ల కోసం వచ్చే బిజెపి నేతలకుతాము చేసింది చెప్పడానికి ఏమి లేదు అని ఆయన అన్నారు.రాజగోపాల్ రెడ్డి తన స్వార్థం కోసం రాజీనామా చేసిండు అని ఆయన అన్నారు. మిషన్ కాకతీయ మిషన్ భగీరద ద్వారా అధికారంలోకి రాగానే ఫ్లోరైడ్ మహమ్మారి ని తరిమి కొట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు.తెలంగాణ గురించి మాట్లాడే హక్కు బీజేపీ నాయకులకి లేదన్న , ఉద్యమం లో బిజెపి నాయకులూ ఎక్కడ వున్నారని హెద్దేవా చేశారు.బీజేపీ కి ఓటేస్తే 1200 ఉన్న సిలిండర్ 1500 చేస్తారని, బిజెపి నేతల వ్యవహారం దొంగే దొంగ అన్నట్లు గా ఉందన్నారు . రైతుల మోటర్లకు మిటార్లు పెడతాం అంటున్న బీజేపీ వాళ్ళను తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చిన బీజేపీ కి ఓటేస్తే రైతులకు మళ్ళీ కష్టాలు వస్తాయన్నారు..తెలంగాణ రాష్ట్రం లో వ్యవసాయ బావులకు మీటర్లు పెడితే క 30 వేల కోట్లు ఇస్తాం అని కేంద్రం చెప్పినా మన ముఖ్యమంత్రి కేసీఆర్ దానికి ఒప్పుకోక పోవడం తోనే మోడీ కక్ష్య సాధింపు కు దిగుతున్నారని ఆయన అన్నారు. బీజేపీ కి ఓటేస్తే ప్రజలను నిలువునాదోచుకుంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం, రైతు బంధు అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహ రావు,వెలుగురి వలపు రెడ్డి,వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,తోటకురి పరమేష్,అరేకంటి రాములు,కుంభం నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్

మర్రిగూడ అక్టోబర్ 22 వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలోని కొండూరు పడమటి తండా వట్టిపల్లి,రాజపేట తండా,లలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపుకోసం ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్. ఈ సందర్భంగా ఆయన మునుగోడు నియోజకవర్గంలో ప్రజలకు సమన్వయం జరగాలంటే కాంగ్రెస్ గెలుపుతోనే జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి అత్యధిక భారీ మెజారిటీతో మునుగోడు ప్రజలు గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ గెలుపు కుట్రపూరిత రాజకీయాలు చేసే బిజెపి టిఆర్ఎస్ లకు చెంప దెబ్బ కావాలని ఆయన అన్నారు... ఈ ప్రచారంలో భాగంగా కొండూరు కోఆర్డీ నేటర్ పీసీసీ సభ్యులు సిరాజ్ ఖాన్,పీసీసీ కార్యదర్శి నాయిని మాధవరెడ్డి,యువజన నేత కబీర్, యూవజన కాంగ్రెస్ మర్రిగూడ మండల కో ఆర్డినెటర్ కొర్ర రాంసింగ్ నాయక్, అశోక్ రెడ్డి,ఖదీర్,జంగయ్య,కృష్ణయ్య, యాదయ్య,మల్లేష్,శేఖర్.రాజు నాయక్,క్రాంతి,కుమార్,శివ,సూదీర్, తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారు

## హెూమ్ మినిస్టర్ మహమ్మద్ అలీ



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్బీ : మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని హెూం మినిస్టర్ మహమ్మద్ అలీ అన్నారు.ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు..అన్నాదమ్ముల కలిసివున్న తెలంగాణ రాష్ట్రాన్ని కులాల చిచ్చుపెట్టి ఓట్లు కొల్లగొట్టాలని బిజెపి ప్రభుత్వం నీచపు బుద్ధిని చూపిస్తుందన్నారు.ఖురాన్ ఏం బోధిస్తుందో రామాయణం కూడా అదే బోధిస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలపై దాడులు చేస్తూ భయాందోళన గురి చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని కులాలు, మతాలను సమానంగా చూస్తూ సబండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగి స్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు1 లక్ష 80వేల మందికి షాది ముబారక్ పథకం అందించి మైనార్టీలకు అండగా నిలబడిన మహెూన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియా డారు.ఇమామ్, మౌజాన్లకు లకు జీతాలు ఇచ్చి వారికి అండగా నిలబడ్డారన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వస్తే బిజెపి పార్టీకి వేసినట్టే అన్నారు. 1800 కోట్ల కాంట్రాక్టుకు మోడీ శాలకు అమ్ముడు పోయి మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన రాజగోపాల్ రెడ్డిని ఓటు అని ఆయుధంతోనే బుద్ధి చెప్పాలన్నారు.మునుగోడు నియోజకవర్గ ప్రజలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, ఎంపీపీ గుత్తా ఉమాదేవి, సర్పంచ్ శ్రీహరి, పిఎసిఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, మైనార్టీ నాయకులు గౌస్ ముద్దున్ ఖురేషి, హశం, ఫయాజ్, నయీమ్ షరీఫ్ పాల్గొన్నారు.

# గొల్ల కురుమలు బిజెపికి తగిన బుద్ధి చెప్పాలి

**అకౌంట్ ఫ్రిజ్ దుర్మార్గం.. అందరి మద్దతు టిఆర్ఎస్ కే**

**షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్**



మునుగోడు.వార్త మిర్రర్ : గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమం దుర్మార్గ బిజెపి అడ్డుకుంటుందని షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ఆరోపించారు శనివారం మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగిన జరిగిన గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి నాయకులు ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ కు ఫిర్యాదు చేసి లబ్ధిదారుల అకౌంట్లను ఫ్రీజ్ చేయించిందని దుయ్యబట్టారు గొర్రెల పంపిణీ పథకం మునుగోడు ఉప ఎన్నికల కోసం పెట్టింది కాదని 2017 నుండి నిరంతరాయంగా కొనసాగుతున్న పథకమని గుర్తు చేశారు ఉప ఎన్నికల్లో గెలవలేమని అక్కసుతో కుట్రలు చేస్తున్నారన్నారు సంక్షేమ పథకాలు అందుతున్న ప్రతి ఒక్కరూ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు లొడ0గి గోవర్ధన్ ఖమ్మం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ డీసీఎంఎస్ చైర్మన్ ఒట్టే జానయ్య యాదవ్ మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ దో కూరి వేణుగోపాల్రెడ్డి వెంకటేశ్వర్లు లింగస్వామి దాం లింగస్వామి యాదవ్ దాం శంకర్ యాదవ్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయ పర్తి సురేందర్ బోయ పర్తి సైదులు తదితరులు పాల్గొన్నారు

### 26న యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం.. కరపత్రం ఆవిష్కరణ

ఈ నెల 26న ఇబ్రహీంపట్నం మన్నెగూడ లోని బి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం నికి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లోడ0గీ గోవర్ధన్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు కేటీఆర్ హరీష్ రావు తలసాని శ్రీనివాస్ యాదవ్ లు హాజరు కానున్నారని తెలిపారు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని దూదిమెట్ల బాలరాజు యాదవ్ లోడ0గీ గోవర్ధన్ తదితరులు ఆవిష్కరించారు

# టిఆర్ఎస్ ప్రభుత్వం విశ్వకర్మకు అండగా ఉంటుంది

## మాజీ స్పీకర్ మధుసుధనాచారి

సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : టిఆర్ఎస్ ప్రభుత్వం విశ్వకర్మలకు అండగా ఉంటుందని.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మునుగోడులో తెరాసను గెలిపిస్తాయని మాజీ స్పీకర్ మధుసుధనాచారి అన్నారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత తెరాసకే దక్కిందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు.తెరాస ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.మునుగోడు ఉప ఎన్నికలో ప్రజలు భాజపా, కాంగ్రెస్ మాయ మాటలను నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. నిరంతరం ప్రజల కోసం ప్రగతి కోసం పనిచేస్తున్న తెరాసను ఆదరించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెరాస జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,సర్పంచి శికిలమెట్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




# పదవులకు రాజీనామా చేసావ్ అభివృద్ధికి కాదు

## గెలిచి చేయలేని పనులు మళ్లీ గెలిచి ఏం చేస్తావ్ రాజగోపాల్‌రెడ్డి : మంత్రి గంగుల కమలాకర్



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : పదవులకు రాజీనామా చేసావ్ మునుగోడు అభివృద్ధికి కాదని,గెలిచి చేయలేని పనులు మళ్లీ గెలిచి ఏం చేస్తావ్ రాజగోపాల్ రెడ్డి అని మంత్రి గంగుల కమలాకర్ విమర్శించారు.నారాయణపురం మండల కేంద్రంలో ఎంపీటీసీ 2 ఇన్చార్జిగా ఉన్న మంత్రి గంగుల కమలాకర్ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడారు.బలవంతంగా ప్రజల పైన ఎన్నికలు రుద్దుతున్నా పార్టీ బిజెపి అని, అభివృద్ధికి నిరోధకులుగా బిజెపి వ్యవహరిస్తుందని,ఈ ఎన్నిక వలన ఎవరు లాభపడరు కానీ లాభపడేది రాజగోపాల్ రెడ్డి మాత్రమే అని ఎద్దేవా చేశారు.ఈ ఎన్నికలలో గెలిస్తే రాజగోపాల్ రెడ్డికి లాభం,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ ఎన్నికల్లో గెలిస్తే మునుగోడు ప్రజలు లాభపడతారని ధైర్యం నింపారు కాంట్రాక్టర్ల పై ఉన్న శ్రద్ధ మునుగోడు అభివృద్ధిపై లేదని విమర్శించారు. రాజగోపాల్ రెడ్డిని గెలిపిస్తే ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని ప్రజలు ఒకసారి గెలిపించి తప్పు చేశారు కాబట్టి మునుగోడు అభివృద్ధి టిఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని నిరూపించాలని కోరారు. మేము గెలిచాక మా ప్రాంతంలో జరిగిన అభివృద్ధి ,ఈ ప్రాంతంలో ఎందుకు అభివృద్ధి జరగలేదు గమనించాలని అన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలో కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అప్పుడు మునుగోడు నియోజకవర్గం అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మమ్ములను ఇక్కడికి పంపించింది ఎన్నికల కోసం మాత్రమే కాదు తెలంగాణ రాష్ట్రంలో ఎలా అభివృద్ధి జరిగిందో అలాగే ఈ మునుగోడు ప్రాంతం కూడా అభివృద్ధి జరగాలని మమ్మల్ని ఇక్కడ ఇన్చార్జిలుగా మంత్రులుగా కాకుండా కార్యకర్తల్లా పనిచేసి మునుగోడు అభివృద్ధికి దోహదపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, పిఎసిఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, లారీ బిక్షం, చిలువేరు అంజయ్య,జక్కిడి ధన్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆడ ఉంటా...
## ఈడ ఉంటా.. కెసిఆర్ అభిమాని..
### గజ్వేల్ నుండి సంస్థాన్ నారాయణపురంకి


సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ఆడ ఉంటా ఈడ ఉంటా అనుకుంటూ కెసిఆర్ మీద అభిమానంతో ఒంటిపై కారు గుర్తుకు ఓటు వేయాలని గజ్వేల్ కి చెందిన ఓ అభిమాని సోమి నాగరాజు మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికల సందర్భంగా గ్రామ గ్రామం తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని వినూత ప్రదర్శన చేస్తూ తిరిగాడు..




# వైయస్సార్‌టిపి నుండి టిఆర్ఎస్‌లో చేరిన రహీం షరీఫ్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : హయత్ నగర్ లో ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో భాగంగా వైయస్సార్ టిపి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ యండి రహీం షరీఫ్ టిఆర్ఎస్ పార్టీలో చేరారు.సంస్థాన్ నారాయణపురం ఎన్నికల ఇంచార్జ్ మంత్రి గంగుల కమలాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం షరీఫ్ మాట్లాడుతూ తెలంగాణలో వైఎస్ఆర్ టిపి బలోపేతం కావాలంటే చాలా సమయం అవుతుందన్నారు పార్టీలో సరైన స్పందన లేకపోవడం వలన పార్టీని వీడుతున్నట్టు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, షాది ముబారక్ పథకాలు నా లాంటి ప్రజలకు అందుతున్నాయని అన్నం పెడుతున్న పార్టీ వదిలి వేరే పార్టీలో పనిచేయడం సరైనది కాదని టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పనులు బాగున్నాయని పార్టీలో చేరానని అన్నారు పార్టీకి కట్టుదిట్టుగా పనిచేసి మునుగోడులో కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం నా వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సర్పంచ్ శికిల మెట్ల శ్రీహరి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి,ఎంపిపి గుత్తా ఉమ ప్రేమచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు






**మునుగోడు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు కాయం కూకట్పల్లి నియోజకవర్గ సీనియర్ బిజెపి నాయకులు టిటిడి అడ్వైజర్ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

వార్త మిర్రర్ అక్టోబర్ 22 కూకట్పల్లి నియోజకవర్గం : మునుగోడు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని కూకట్పల్లి నియోజకవర్గంలో సీనియర్ బిజెపి నాయకులు టిటిడి అడ్వైజర్ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. బిజెపి పార్టీలో చేరిన వడ్డేపల్లి రాజేశ్వరరావు రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డికి శాలువాతో సత్కరించారు అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు రాజగోపాల్ రెడ్డిని గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు ఉప్పల ఏకాంత గౌడ్, గణేష్ గౌడ్, అశోక్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ప్రజలు కాంగ్రెస్ వైపు

### కేతావత్ బీల్యా నాయక్,ప్రకాష్ రెడ్డి

మర్రిగూడ అక్టోబర్ 22 వార్తా మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం లో ఉప ఎన్నిక భాగంగా శనివారం నాడు మర్రిగుడ మండల పరిధిలో ముఖ్యమంత్రి ఇంచార్జీ గ్రామమైన లెంకలపల్లిలో 252 బూత్ భూపాలపల్లి జీల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,253వ బూత్ లో దేవరకొండ కాంగ్రెస్ నాయకులు టీపిసిసి మెంబర్ కేతావత్ బీల్యా నాయక్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో మహిళ ల ఇంటింటికీ కుంకుమతో బొట్లు పెటించి ఓటును అడిగారు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలిపించి అవినీతి పరుల భరతం పట్టవలసిన అవసరం ఉందన్నారు. స్థానిక నాయకులు దేవదాస్, నర్సింహ, పగ్గిళ్ళయాధయ్య, నగేశ్, అంజయ్య,శీవ,మేతిరాం, జైపాల్ నాయక్, మహిళాలు, తదితరులు పాల్గొన్నారు



### పోలింగ్ కేంద్రాలలో పరిశీలన

మునుగోడు.వార్త మిర్రర్ : హలో మునుగోడు మండల కేంద్రంతో పాటు పలివెల గూడా పూర్ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఎస్పి రేమా రాజేశ్వరి లు శనివారం పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ తో పాటు ఓటర్ల కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు దివ్యాంగులు ఓటు వేయడానికి అసౌకర్యం కలగకుండా ర్యాంపుల ఏర్పాటుతో పాటు వీల్ చైర్ లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు



### ముస్లింలంతా
### టిఆర్ఎస్ వైపే హెూం మంత్రి మహమూద్ అలీ

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసింది ఏమిటని రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ ప్రశ్నించారు శనివారం మండల కేంద్రంలోని షాదీఖానా లో జరిగిన ముస్లింల ఆత్మీయ సమ్మేళనం నికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అభివృద్ధి నిరోధక పార్టీ అయిన బీజేపీ కి 18 వేల కోట్లకు అమ్ముడు పోయి ప్రజలను నిలువునా ముంచా దు అన్నారు మునుగోడు నియోజకవర్గం తోపాటు తెలంగాణలోని ముస్లిములు టిఆర్ఎస్ కు మద్దతు గా ఉండటం సంతోషకరమన్నారు ముస్లింల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ షాదీ ముబారక్ పథకాన్ని తీసుకు వచ్చారన్నారు శాంతి భద్రతల లో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు తెలంగాణలో పోలీస్ వ్యవస్థకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు దీనికి నిదర్శనమే హైదరాబాద్ నడిబొడ్డులో ని కమాండ్ కంట్రోల్ ట వర్స్ నిర్మాణ మన్నారు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ముస్లిం సోదరీ సోదరీమణులకు అంతా అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

## బీసీలకు అగ్రవర్ణాల పార్టీలు ఎన్నటికీ అద్దె కొంపలే..



రంగారెడ్డి జిల్లా అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 22 : అగ్రవర్ణ నాయకత్వంలో నడిచే పార్టీలు ఎప్పటికైనా బీసీలకు అద్దె కొంపలేనని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు..ప్రస్తుత రాజకీయ వాతావరణంలో బీసీలకు సముచిత ప్రాధాన్యత దక్కడం లేదని అందుకే విస్తృతంగా బీసీ నాయకుల వలసలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు..బీసీలు రాజకీయ బానిసలు కాదని వారి ఆత్మాభిమానాన్ని అవకాశాలతో , డబ్బుతో కొనాలనుకునే ఆలోచనలను యికకైనా ప్రధాన పార్టీలు మానుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు సహితం ఈ విషయాన్ని పునః పరిశీలన చేసుకొని ఆయా పార్టీలలో దీర్ఘ కాలంగా పనిచేస్తున్న బీసీ నాయకులకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు..బీసీ నాయకులు సహితం అగ్రవర్ణ పార్టీలపై ఆధారపడటం మాని ప్రజలకు చేరువయి ఇతర బీసీ నాయకులతో సంఘటితమై ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీలను నిర్మించడంపై దృష్టి పెట్టాలన్నారు..పట్టుదలతో కృషిచేస్తే బీసీ రాజ్యం ఎంతో దూరంలో లేదని తెలిపారు..



## ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు డా. మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక ఆశా కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆశ కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం అవ్వాలని కోరారు. మహమ్మారి కరోనా సమయంలో సేవలందించిన ఆశ కార్యకర్తలకు బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రక్త దానం ప్రాణదానంతో సమానం: కేజేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 22 పటాన్ చెరువు నియోజకవర్గం: ఐడిఏ బొల్లారం పటాన్ చెరువు లో డిఎస్పీ భీం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా ఏర్పాటు చేసిన రక్త దానం శిబిరానికి కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బొల్లారం నుండి 20 మంది యువకుల చేత రక్త దానం చేయించారు అనంతరం మాట్లాడుతూ రక్త దానం ప్రాణదానం తో సమానం అని ప్రముఖ సంఘ సేవకుడు, సామాజిక వెత్త, మానవతావాది, కేజేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి అన్నారు, ఈ కార్యక్రంలో బొల్లారం సిఐ సురేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జిల్లా మహిళా లు చేరికలు

కొండమల్లేపల్లి అక్టోబర్ 22 వార్త మిర్రర్ : కొండమల్లేపల్లి మండలంలోని సాయి కృప ఫంక్షన్ హాల్లో శనివారం నాడు జరిగిన బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ రమావత్ రమేష్ నాయక్ అధ్వర్యంలో సిపిఎం పార్టీకి సంబంధించిన జిల్లా మహిళా నాయకురాలు లత, పుష్పాలత, పద్మ, శైలజ, కొంతమంది మహిళ నాయకురాలు యువకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం లో బహుజన సమాజ్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తున్న దేవరకొండ నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్ , ఉపాధ్యక్షులు పొట్టిపాక మురళీకృష్ణ, శ్రీరాములు,శ్రీధర్,మహేష్,తదితరులు హాజరయ్యారు...



## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన గ్రామ సర్పంచ్ మంజుల యాదయ్య

వార్త మిర్రర్ అక్టోబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మండలం చింతలపల్లి గ్రామంలో చెన్నమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రోజు మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీ ప్రకారం తన గ్రామంలో చనిపోయిన ప్రతి కుటుంబానికి ఆర్థిక సాయంగా5000 రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీ ప్రకారం చేన్నమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కొప్పు జంగయ్య యాదయ్య మంద జంగయ్య వెంకటయ్య రమేష్ బాల్ జంగయ్య కృష్ణయ్య జంగయ్య దానియేలు పాల్గొన్నారు

## 124 డివిజన్ జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపాదికన పూర్తిచేసి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా నిరంతరం కృషి చేస్తా: కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్‌గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 22 కూకట్పల్లి నియోజకవర్గం: 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ మహాత్మాగాంధీ నగర్ కాలనీలో రోడ్డు మరియు డ్రైనేజ్ పనులు పెండింగ్ ఉన్నాయని బస్తీ వాసులు స్థానిక కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ మహాత్మా గాంధీ నగర్ లో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ నగర్లో తొంభై శాతం పనులన్నీ పూర్తయ్యాయి అని, మిగిలిన పది శాతం పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపాదికన పూర్తిచేసి డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, కాలనీ వాసులు రంజిత్, రమేష్, మల్లేష్, అంజి, రాజు, సురేష్, మంగ, శారద, సంగీత, విమల తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో పీఏపల్లి సబ్ మార్కెట్ యార్డ్

### నిరుపయోగంగా రైతులకు ఉపయోగపడని యార్డ్

### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా సబ్ మార్కెట్ యార్డ్

పీ.ఏ.పల్లి అక్టోబర్ 22 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని పీఏ పల్లి మండలంలో ఉన్న సబ్ మార్కెట్ యార్డ్. దాదాపు ఐదు ఎకరాల విస్తీర్ణంలో 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. అధికారులు పట్టించుకు నేవారు లేకపోవడంతో శిథిలావస్థకు చేరి కూలిపోయే స్థితిలో ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వర్షం పడితే రైతులు ధాన్యాన్ని నిలువ చేసుకునే స్థితిలో కూడా లేదని రైతులు వాపోతున్నారు.. ప్రజాధనాన్ని ఉపయోగపడే మార్కెట్ యార్డుకు ఉపయోగిస్తే మేలు జరుగుతుందని వారు కోరారు. పీఏ పల్లి మండలంలో వరి సాగుబడి ఎక్కువగానే ఉన్నందువల్ల ఈ మార్కెట్ యార్డ్ ను వెంటనే మరమ్మత్తు చేయించాలని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మూడు సంవత్సరాల క్రితం రూ. 5లక్షలతో మార్కెట్ యార్డ్ ఆర్చి నిర్మాణానికి, ప్రహరీకి రంగులు వేయించి చేతులు దులుపుకున్నారు. మార్కెట్ యార్డులో పిచ్చి మొక్కలు, కంపె చెట్లతో పూర్తిగా నిండిపోయింది. చీకటి పడిందంటే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. మార్కెట్ యాడ్ లోపల మొత్తం పగిలిన సీసాలతో అస్తవ్యస్తంగా ఉన్నది.సంబంధిత అధికారులు ఈ విషయాన్ని



ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి శిథిలావస్థకు చేరుకున్న మార్కెట్ యార్డును మరమ్మతులు చేయించి రైతులకు ఉపయో గపడే విధంగా అందుబాటులోకి తీసుకురా వాలని రైతులు కోరుతున్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా అండర్-16 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక

మిర్యాలగూడ వార్తమిర్రర్ :హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగు అంతర్ జిల్లాల అండర్-16 క్రికెట్ టోర్నమెంట్ కు ఉమ్మడి నల్గొండ జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక శనివారం నల్గొండ పట్టణం లోని స్థానిక మేకల అభినవ్ స్టేడియం లో జట్టును ఎంపిక చేశారు. ఈ ఎంపిక కాబడిన జట్టు వచ్చేనెల హైదరాబాదులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమీనుద్దిన్ తెలిపోయారు. ఉమ్మడి నల్గొండ జట్టుకు క్రికెట్ కోచ్ గా ఫహీమ్ ఉద్దీన్ ఉంటారని అన్నారు. ఎంపిక కాబడిన క్రీడాకారులు సరియైన ధ్రువీకరణ పత్రాలతో రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధంగా ఉండాలని, రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ జిల్లా జట్టు ఎంపిక కార్యక్రమంలో జోజి పీఈటీ శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ మిర్యాలగూడ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా జట్టు-1, ఎస్ శ్రీకర్ జి స్కూల్ నల్గొండ 2, యశ్వంత్ శ్రీ ప్రకాష్ స్కూల్ మిర్యాలగూడ 3, సిహెచ్ శ్రవణ్ మిర్యాలగూడ 4, చిద్విలాస నల్గొండ 5, సాయి ప్రణీత్ నల్గొండ 6, జై రామ్ చరణ్ 6, బీ రిషికేష్,7, సత్య



చరణ్ 8, జైదీప్ 9, చింటూ 10, జీసన్ నల్గొండ 11, భాను ప్రకాష్ 12, నిఖిల్ మల్కాపురం 13, జి సాయి అర్జున్ సర్వేల్ 14, ప్రిన్స్ నల్గొండ 15 కర్ణ అను రాగ్ రెడ్డి హాలియా, వీరు జిల్లా జట్టుకు ఎంపిక అయినారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్టును అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకి రెడ్డి వరప్రసాద్ రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామం లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టు గ్రామ యువకులకు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది క్రీడలు ఆడడంతో మనిషి మానసికంగా శారీరికంగా దృఢంగా ఆరోగ్యంగా ఉంటారని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మాదాయ పల్లి సర్పంచ్ హైమావతి రామస్వామి వీరన్న పల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్ ఫుల్ సింగ్ తండ సర్పంచ్ లలిత రాజు సురేష్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ భరత్ రెడ్డి లక్ష్మణ్ నాయక్ మిన్నాల వినయ్ గ్రామ యువకులు నరేష్ రాఘవేందర్ నాగరాజు సందీప్ యాదగిరి చరణ్ శ్యామ్ పాల్గొన్నారు





## ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

హుజూర్ నగర్ అక్టోబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాలని ప్రతి పండుగ వేడుకలను నిర్వహించి తెలియజేస్తున్నామని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. ఈ సందర్భంగా దీపాలను వెలిగించి పండుగను ప్రారంభించారు. చిన్నారులు టపాసులు, బాణాసంచాలను తీసుకువచ్చి కాల్చారు. అనంతరం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మిఠాయిలను పంచారు. కార్యక్రమంలో ఇన్చార్జులు సంధ్య, సౌజన్య , ప్రేమ్ సాగర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్బిదారులకు అందజేత

హుజూర్నగర్ టౌన్ అక్టోబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి : మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎస్సీ కార్పొరేషన్ కుట్టు మిషన్ లకు సంబందించిన రన్నింగ్ క్యాప్ టల్ అమౌంట్ లింగగిరి ఇద్దరు లబ్దిదారులు 1. దుదుకూరి ఉపేంద్ర 2. వానరసి నాగయ్య ఒక్కొక్కరికి,14600 రూ చొప్పున చెక్కులు పంపిణీ చేయనైనది ఇట్టి కార్యక్రమములో మండల పంచాయితీ అధికారి షేక్ మౌలానా , కార్యాలయ సూపరింటెండెంట్ నర్సిరెడ్డి , సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ , ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు






## భారత్ జోడో యాత్ర మహిళా మోబిలైజేషన్ కమిటీ మీటింగ్ లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 22 అమీన్ పూర్ సర్కిల్ : ఈ రోజు గాంధీ భవన్ లో జరిగిన భారత్ జోడో యాత్ర మహిళా మోబిలైజేషన్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్



## కొయ్యలగూడెం గ్రామంలో సంక్షిప్త భోజనాలు

రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 22 : ఈరోజు చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో హరిజనవాడలో సంక్షిప్త భోజన కార్యక్రమాలు నిర్వహించినట్లు భారతీయ జనతా పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కరిమికొండ అశోక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, పర్వతగిరి మండల అధ్యక్షుడు బానోతు శ్రీనివాస్, చేనేత సెల్ కన్వీనర్ తుమ్మ రమేష్ పుప్పాల శ్రీనివాస్ వినోద్,రవి పాల్గొన్నట్టు అశోక్ తెలియజేశారు.అల్లాపురం గ్రామంలో కల సరళ మైసమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు అశోక్ తెలియజేశారు. ఇమ్మడి ఈశ్వర్,కొయ్యాడి స్వామి గౌడ్, ఏ గౌతం,ఏ హరికృష్ణ,యు హరి ప్రసాద్, వర్కాల రఘురాం, చిలువేరు రాము,సిక్క సంజీవ, మాచర్ల సంతోష్ పాల్గొన్నారు




# వైయస్ జగన్ మోహన్‌రెడ్డి వెంటే మా ప్రయాణం

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతాం
## మునుగోడు నాయకులు బైకని నరేందర్ యాదవ్



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలం కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశన్నీ మునుగోడు నియోజకవర్గం నాయకులు బైకని నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశనికి ముఖ్య అధితిగా రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మునుగోడు నియోజకవర్గ నాయకులు బైకని నరేందర్ యాదవ్ కలసి మాట్లాడుతూ వైయస్ షర్మిల తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసి రెండు ఏండ్లు కావొస్తున్న ఇప్పట్టి వరకు పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం మొదలు పెట్టక పోవటం దురదృష్టకరం అన్నారు. పూర్తి స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కార్య చారణ రూపొందించక పోవటం వలన ఉప ఎన్నికల్లో పోటీలో లేనందున నిరంతరం పార్టీలో పని చేసే నాయకులు కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారన్నారు. మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో పార్టీ నాయకులకు సరైన సమాధానం చెప్పడంలో పార్టీ పెద్దలు పూర్తిగా విఫలం అయ్యారు అన్నారు.షర్మిల పార్టీ ఉన్నదా లేదా అని మునుగోడు నియోజకవర్గం ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వైయస్సార్ అబిమానులు మనసు విరిగి కలత చెంది వైయస్సార్ తెలంగాణ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ యండి రహీం షరీఫ్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరిపోయారూ.ఒక్కడే పోయారన్నారు.మరి కొంత మంది నాయకులు పార్టీని విడకుండా ఉండాలి అంటే అది జగన్ పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగటమే కరెక్టని ఒక నిర్ణయానికి వచ్చమని పేర్కొన్నారు.షర్మిల పార్టీ ఏర్పాటు చేసినప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకీ ఎవ్వరు కూడా రాజీనామా చేయలేదు షర్మిల పార్టీలో చేరి పార్టీ క్రియ శిలక సభ్యత్వం తీసుకోలేదన్నారు. వైయస్సార్ అబిమానులు వైయస్ తనయురాలు వైయస్ షర్మిల వెంట నడిచాం మాకు అండగా ఉంటది అని నమ్మకంతో కాని వైయస్ షర్మిల పాదయాత్ర కే పరిమితం కావటంతో నాయకులు అందరూ దూరం అవుతారని ఊహించలేదు అన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కోనసాగుతాం మా ప్రాణం ఉన్నంత వరకు వైయస్సార్ అభిమానులుగా వైయస్సార్ కుటుంబం వెంటనే ఉంటామన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో ఎవ్వరికీ మద్దతు తెలుపలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు వెంకట చారి ఆదేశాల మేరకుఎన్నికల్లో పని చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండలం అధ్యక్షుడు దాము రాము యాదవ్,మర్రిగూడెం మండలం అధ్యక్షుడు, యండి.వాహిద్ బాయి,నారాయణ పురం మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు అంగోతు.రాము నాయక్,బూడిద మహేందర్,కర్నాటి.ముఖేష్ గౌడ్,రాసమల్ల నరేష్ యాదవ్,గుండె నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి సత్యవతి రాథోడ్‌కి గిరిజనులు హారతితో స్వాగతం

## గిరిజనులకు అండగా పెద్దాయన కేసీఆర్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాధానగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బడి తండా, సిత్య తండాలో ఇంటింటికి ప్రచారం చేస్తూ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ- శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ టిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.అనంతరం తండాల్లో తిరిగి ఫ్లోరైడ్ బాధితులను కలిసి వారి సమస్యలు తెలుసుకొని, ఆసరా పింఛన్ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఆమె మాట్లాడుతూ మునుగోడు లో ఎగిరేది గులాబీ జెండా నే..రాజగోపాల్ రెడ్డి స్వార్థం కోసమే మునుగోడులో ఉప ఎన్నికలు వచ్చాయి.పేదవాడి బ్రతుకు మారలేదు అనడానికి ఇక్కడి ప్రాంతమే నిదర్శనం అన్నారు. ఈ జిల్లాను ఎక్కువ రోజులు పాలించిన కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలి.కనీస వసతులు, సౌకర్యాలు,రోడ్లు ఏర్పాటు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు.18 వేల కోట్ల కాంట్రాక్ట్ కోసమే ఇతర పార్టీలోకి వెళ్లిన రాజగోపాల్ రెడ్డికి మేము తగిన బుద్ధి చెబుతామంటూ ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.కేసీఆర్ ఈ రాష్ట్రంలో బంజారాలకు పెద్దపీట వేశారు.కెసిఆర్ నాయకత్వంలో గిరిజనులకు 10% రిజర్వేషన్ పెంచారు.హైదరాబాద్ నడిబొడ్డున బంజారా, ఆదివాసి ఆత్మగౌరవ భవనాలను నిర్మించారు. పొర్లగడ్డ తండా ఎంపీటీసీ పరిధిని నేను దత్తత తీసుకొని అభివృద్ధిచేస్తా.గిరిజన సంక్షేమ శాఖలో అమలవుతున్న పథకాలన్నీ ఈ ప్రాంతాల్లో అమలు చేసి అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతంలో గిరిజన గురుకులాలన్ని ఏర్పాటు చేస్తాం.సీఎం కెసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఈ పార్టీలోకి తిరిగి నాయకులు రావడం సంతోషకరం. బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఈ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజు నాయక్, నాయకులు శంకర్ నాయక్, లక్పతి నాయక్,హరి నాయక్,చందర్ సింగ్ మోహన్ సింగ్, రమేష్ నాయక్, పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## యువతను తాగుబోతులుగా మారుస్తున్న దుర్మార్గుడు కేసీఆర్: ఆంక్షరెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్: తెలంగాణ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని,యువతను మద్యాలనికి బానిసలుగా మారుస్తున్నారని సిద్దిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి మండిపడ్డారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ 15వ వార్డ్ అధ్యక్షుడు ఉదరి సురేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ ఉపఎన్నిక వస్తేనే అభివృద్ధి చేస్తాననే విధంగా మన ముఖ్యమంత్రి పాలన ఉందని,మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించిన కేటీఆర్ ఇన్నిరోజులుగా ఎందుకు నియోజకవర్గానికి నిధులు ఇవ్వలేదో ప్రజలకు చెప్పిన తర్వాతనే నియోజకవర్గంలో అడుగుపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ అధ్యక్షుడు ఊదరి సురేష్, సమన్వయ కమిటీ సభ్యులు బుజ్జ బుచ్చయ్య,ఉదరి శ్యాంసుందర్, ఉదరి మహేష్, ఊదరి రాజు, మల్కాపురం రాజు, గ్యార శీను, ఊదరి మోహన్, పోలపల్లి నరేష్, దాసరి శివ, తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనారిటీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం



చౌటుప్పల్ వార్త మిర్రర్: శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని భవాని ఫంక్షన్ హాల్లో ముస్లిం మైనార్టీ మండల మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని రాజీవ్ ట్రస్ట్ కార్యదర్శి ఎండి ఖయ్యూం, మాజీ వార్డు మెంబర్ ఎస్.కె జాని బాబు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన చెల్లమల్ల క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ మైనారిటీల సమస్యల గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ముస్లిం మైనారిటీలకు తోడు గా ఉండటం జరిగింది రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పాల్వాయి స్రవంతినీ గెలిపించాలని కొరటం జరిగింది, ఎట్టి పరిస్థితుల్లో రాబోయే జనరల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుంది బడుగు బలహీనర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ , జిల్లా నాయకులు ఎస్.కె. ఉస్మాన్ మైనారిటీ నాయకులు ఎజాస్,బాబా,ఆరిఫ్, రియాజ్, ఫరాజ్, సల్మాన్, యూసుఫ్, తాజుద్దీన్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లు ఉపేక్షించం

### నిష్పాక్షికంగా మునుగోడు ఎన్నిక
### నియమావళి ఉల్లంఘిస్తే కేసులు
### సీఈవో వికాస్‌రాజ్ ఆదేశాలు
### నియోజకవర్గ పర్యటన.. సమీక్ష
### ఫిర్యాదుల కోసం కంట్రోల్‌రూం



హైదరాబాద్, అక్టోబర్ 22 : మునుగోడు ఉప ఎన్నిక నిర్వహణలో ఏ చిన్న పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదని ఎన్నికల సిబ్బందిని ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) వికాస్‌రాజ్ హెచ్చరించారు. ఉప ఎన్నికను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ రాజకీయ పార్టీకీ, ఏ అభ్యర్థికీ ప్రత్యేక ప్రాధా న్యం ఇవ్వకూడదని, అధికారులు పూర్తిగా తటస్థంగా ఉండాలని సూచించారు. శనివారం ఆయన మునుగోడు నియోజకవర్గాన్ని సందర్శించారు. మునుగోడు సహా పలు గ్రామాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. రాజకీయ పార్టీలు ఏవైనా ప్రలోభాలకు గురిచేస్తున్నాయా? గ్రామాల్లో పరిస్థితి శాంతియుతంగా ఉన్నదా? అని ఆరా తీశారు.అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై 58 కేసులు నమోదు చేసి, 24 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించేవారు ఎవరైనా సరే కేసులు నమోదు చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, రాచకొండ సీపీ మహేశ్‌భగవత్, ఎస్పీ రెమారాజేశ్వరిని ఆదేశించారు. నియమావళి ఉల్లంఘనలు, ఇతర అంశాలపై ఫిర్యాదుల స్వీకరణకు 24 గంటలపాటు పనిచేసే కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఫిర్యాదులను 08692-230198 నంబర్‌లో తెలియజేయాలని సూచించారు.



## మహమ్మదాబాద్‌లో ప్రచారంలో దూసుకెళ్తున్న మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల మహమ్మదాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మునగాల రమణ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీ ఇంచార్జ్ గా దంటిక నరసింహ ఎన్నిక జరిగిది.ఈ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిది.ఈ కార్యక్రమంలోనల్లబోతు సురేష్, మునగాల గోవర్ధన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## జోరుగా సాగుతున్న బిజెపి ఇంటింటా ప్రచారం

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలో రాజగోపాల్ రెడ్డి ని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేశారు రాజగోపాల్ రెడ్డి మునుగోడు ప్రజల కోసం తన ఎమ్మెల్యే పదవిని త్యాగ చేశారని ప్రజలకు వివరించారు కాబట్టి మళ్లీ రాజగోపాల్ రెడ్డి ఓటు వేసి ఎఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని రమణ గోని శంకర్ అన్నారు ఈ కార్యక్రమంలో దాసోజు బిక్షమాచారి కడారి ఐలయ్య బుచ్చయ్య రంగయ్య పిల్లి బుచ్చయ్య కొండాపురం దుర్గయ్య భారతరాజు లింగస్వామి గణేష్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు



## మంత్రి కేటీఆర్‌ని కలిసిన ప్రముఖ వ్యాపారవేత్త

రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 22 : ఈరోజు మన్నెగూడ లో జరిగిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ని కలిసి మునుగోడు నియోజకవర్గం లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి మా వ్యాపారుల మద్దతు ఎప్పటికీ ఉంటది అని ప్రముఖ వ్యాపారవేత్త టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోర్ల అశోక్ తెలియజేశారు. మునుగోడులో టిఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అందుకు మా వ్యాపారుల మద్దతు ఉంటుందని గోర్ల అశోక్ తెలియజేశారు ఈరోజు మా వ్యాపారాలు లాభదాయకాలలో నడవడానికి మంత్రి కేటీఆర్ కృషి చాలా ఉందని అశోక్ తెలియజేశారు



## సంస్థాన్‌లో ప్రతి ఇంటిలో కలిసిపోయిన మంత్రి గంగుల

యాదాద్రి వార్త మిర్రర్ : ముడుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా నారాయణపురం గ్రామంలో ఇన్చార్జి గా వచ్చిన రాష్ట్ర మంత్రివర్యులు గంగుల కమలాకర్ వృద్ధాప్య పింఛన్ మంత్రి గా నారాయణపురం గ్రామ ప్రజలకు అతి సన్నితులుగా ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ గ్రామ సుపరిచితుడుగా ప్రతి కుటుంబాన్ని కలుస్తూ టిఆర్ఎస్ విజయం కోసం కృషి చేస్తూ గ్రామ సర్పంచిని వెంటేసుకొని గడపగడపకు ప్రచారం చేస్తూ నారాయణపూర్ గ్రామ ప్రజలకు గొప్ప నాయకునిగా ఎదిగాడు

## టిఆర్ఎస్ బిజెపి ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ గెలుపును ఆపలేరు

### పాల్వాయి స్రవంతి గెలుపు ఖాయం: బీర్ల ఐలయ్య

చౌటుప్పల్, వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కోసం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా మహిళలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన ప్రజా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు కనీస మౌలిక వసతులు ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రాజీవ్ ఆరోగ్యశ్రీ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం స్కాలర్ షిప్ లు మహిళా సంఘాలకు ప్రభుత్వ పరంగా రుణాలు కలిపించి మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సహించిన ఘనత కాంగ్రెస్ పార్టీది మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసా కల్పించిన స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కుమార్తె పాల్వాయి స్రవంతి చేతి గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు చంచల శ్రీనివాస్, మహిళా నాయకురాలు చెంచాల లలిత, శిరీష, పెంటమ్మ, హేమలత, మాజీ అధ్యక్షుడు యాదయ్య, ఉప సర్పంచ్ గుండెబోయిన నరసింహ, యూత్ అధ్యక్షుడు పగడాల నవీన్, బాలరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి విజయం పటాన్ చెరువు మాజీ జెడ్పిటిసి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చండూర్ మున్సిపల్ ఇంచార్జ్ గడిల శ్రీకాంత్ గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 22 పటాన్ చెరువు నియోజకవర్గం : మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ ఉప ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ చండూరు మున్సిపల్ ఇంచార్జిలు వరంగల్ మాజీ శాసనసభ్యుడు మార్తినేని ధర్మారావు,నాగురామ్ నామోజీ తో ప్రచారంలో పాల్గొన్న పటాన్చెరు మాజీ జెడ్పిటిసి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చండూర్ మున్సిపల్ ఇంచార్జ్ గడిల శ్రీకాంత్ గౌడ్



## పటేల్ గూడలోని సర్వే నంబర్ 12లో గల ప్రభుత్వ భూమిని కబ్జా కోరుల నుండి కాపాడండి

### ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై మండల కేంద్రంలో మరియు పంచాయతీ లో ఫిర్యాదు చేసిన - కాట సుధా శ్రీనివాస్ గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 22 అమీన్ పూర్ సర్కిల్ : అమీన్ పూర్ మండలం పటేల్ గూడ గ్రామంలోని సర్వే నంబర్ 12లో గల ప్రభుత్వ భూమిపై జరుగుతున్న కబ్జాల పై బీరంగూడ మండల కేంద్రంలో తహశీల్దార్ మరియు పటేల్ గూడ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేసి ప్రభుత్వ భూములను కబ్జా కోరుల నుండి కాపాడాలని అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కాట సుధాశ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ మున్నా, నాయకులు శశిధర్ రెడ్డి, సుధాకర్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన పి.ఎస్ డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి అమెరిక నుంచి తిరిగి వచ్చిన బడుగు బలహీనుల ఆశాజ్యోతి ప్రజల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న ప్రజా యోధుడు విద్య వైద్యం ఉపాధి అనే అంశాలపై ప్రజలకు చేయూతనందిస్తున్న ప్రజా నాయకుడు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన ఆమనగల్ డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్




## స్టన్నింగ్‌గా సందీప్ కిషన్- విజయ్ సేతుపతి మైఖేల్ టీజర్

పాన్ ఇండియా స్టోరీ నేపథ్యంలో సందీప్ కిషన్ –విజయ్ సేతుపతి కాంబినేషన్ లో వస్తున్న చిత్రం మైఖేల్. స్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నాడు. స్టన్నింగ్ విజువల్స్‌తో రూపొందించిన మైఖేల్ టీజర్‌ను మేకర్స్ లాంఛ్ చేశారు. శ్యామ్ సీఎస్ కంపోజ్ చేసిన బీజీఎం సినిమాపై క్యూరియాసిటీ రేకెత్తిస్తోంది.దివ్యాంక కౌశిక్, అనసూయ గ్లామరస్ రోల్స్‌లో కనిపిస్తుండగా..గౌతమ్ మీనన్, వరుణ్ సందేశ్, విజయ్ సేతుపతి స్టన్నింగ్ పర్‌ఫార్మెన్స్ తో అదరగొట్టబోతున్నట్టు టీజర్‌తో తెలిసిపోతుంది. రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్న మైఖేల్ చిత్రం గ్యాంగ్ స్టర్ డ్రామాగా వస్తోంది. సందీప్ కిషన్ ఇదివరకెన్నడూ కనిపించని లుక్‌తో కనిపిస్తూ..ఈ సారి సూపర్ హిట్ట కొట్టడం పక్కా అని టీజర్‌తోనే చెప్పేస్తున్నాడు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ బ్యానర్లపై పీ రామ్‌మోహన్ రావు, భరత్ చౌదరీలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కోలీవుడ్ నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

## శివానగర్ లో దీపావళి కానుకగా NMR ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉపాధ్యాయులకు, ఆశ వర్కర్లకు చీరలు పంపిణీ

వార్త మిర్రర్ అక్టోబర్ 22 జిన్నారం మండలం శివానగర్ గ్రామములో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు కర్రె హరికుమారి,బ్యాతోల్ సుజాత మరియు ఆయా గౌడి లక్ష్మీ, గ్రామంలో ఆశావర్కర్లు గా పనిచేస్తున్న ఏ డబ్ల్యు హెచ్ గుడిసెల మంజుల, జె లీలావతి తదితరులు సమాజ సేవలో నిరంతరం పనిచేస్తూ, కరోనా కష్ట కాలంలో కూడ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందించిన మహిళా మనులకు దీపావళి కానుకగా నీలం మధు ఆదేశానుసారం నేడు శివానగర్ గ్రామంలో ఎన్ ఎం ఆర్ సమన్వయ నేత వీర్నాల సత్యనారాయణ మరి యు ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు నీరుడి శ్రీనివాస్, సాయి రాకేశ్ వర్మ, పోలో బోయిన భిక్షపతి, తీర్థాల రాజు తదితరుల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్ఎంఆర్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అపత్కలంలో సేవలందిస్తున్న చిట్కూల్ సర్పంచ్ నీలం మధు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేసారు.



# అక్రమ ఇసుకపై ఉక్కు పాదం మోపిన ఊరుకొండ ఎస్సై లక్ష్మణ్



### అక్రమ ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు


### అక్రమ ఇసుక టిప్పర్ ను పట్టుకున్న ఊరుకొండ ఎస్సై లక్ష్మణ్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 22 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఊరుకొండ మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని నమ్మదగ్గ సమాచారం ఉరుకొండ ఎస్సై లక్ష్మణ్ గారికి ఇవ్వడంతో వెంటనే స్పందించి ఊరుకొండ మండలం నుంచి ఊరుకొండ పేటకు తరలిస్తుండగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఊరుకొండ ఎస్సై లక్ష్మణ్ అక్రమ ఇసుకతో నిండిన టిప్పర్ ను పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉరుకొండ ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని మిడ్జిల్ మండలంలోని దుందుభి వాగు నుంచి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఊరుకొండ పేట కు అక్రమ ఇసుక తరలిస్తున్నారని నమ్మదగ్గ సమాచారం మేరకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ %ూ.31.ు%3667 పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండ హెడ్ కానిస్టేబుల్ భూపతి రెడ్డి. కానిస్టేబుల్ కృష్ణ. చిరంజీవి. తదితరులు ఉన్నారు

# పెండ్లిపై సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ రెస్పాన్స్ ఏంటంటే..



ఎ అదృష్టం ఒక్కొక్కరిని ఒక్కోలా వరిస్తుంది. మొదటి సినిమాతోనే టాలీవుడ్ ప్రేక్షకుల మనసు దోచేసిన సొగసరి.. మృణాల్ ఠాకూర్. అందం, అభినయం కలబోసినట్టున్న 'సీతారామం' సీతమ్మ అణుకువలో బాపూ బొమ్మే! దశాబ్దకాలంగా సరైన హిట్‌కోసం ఎదురుచూస్తున్న తనకు.. తెలుగు ప్రేక్షకులు జీవితకాలానికి సరిపడా విజయాన్ని అందించారు. ఆ వాలుకండ్ల వయ్యారి సినిమా ముచ్చట్లు.. మాది ముంబై. ఎంతైనా ఫ్యాషన్ రాజధాని కదా! చిన్నప్పటినుంచే మోడ్రన్‌గా ఉండటం అలవాటైంది. చదువు తర్వాత మోడలింగ్‌లోకి వచ్చాను. తర్వాత వెండితెర మీద అదృష్టాన్ని పరీక్షించుకున్నాను. సినిమా నాకు చాలా నేర్పింది. ఏ ప్రాజెక్టులో పనిచేసినా తోటినటీనటులలోని మంచిని గ్రహించడం నాకు అలవాటు. నా మొదటి కన్నడ సీరియల్ 'కుంకుమ భాగ్య'. అన్ని భాషల్లో డబ్ అయ్యింది. దీంతో నాకు మంచి పేరు వచ్చింది. హిందీ 'జెర్సీ' రీమేక్ షూటింగ్‌లో ఉండగా 'సీతారామం' పిలుపు వచ్చింది. హనుగారు కథ చెప్పగానే ఓకే అన్నాను. రాకుమారి నూర్జహాన్ ప్రేమకోసం సీతగా మారడం బాగా నచ్చింది. నా మొదటి సినిమా 'లవ్ సోనియా'. ఆ సినిమా హిట్ తర్వాత కొంత గ్యాప్ వచ్చింది. ఏదైనా సీరియల్ చేయమని మా అమ్మ సలహా ఇచ్చింది. కానీ నేను ఒప్పుకోలేదు. మంచి సినిమా అవకాశం వస్తుందనే నమ్మకంతో ఉన్నాను. ఇన్నాళ్లకు నా నిరీక్షణ ఫలించింది. మెల్‌బోర్న్ ఫిలిం ఫెస్టివల్‌కు 'మహానటి' తరఫున నాగ్ అశ్విన్ వచ్చారు. ఆ సినిమాలో సావిత్రిగా కీర్తి సురేశ్ నటన అద్భుతం. నాకూ అలాంటి అందమైన పాత్ర చేయాలని ఉందని అశ్విన్‌తో అన్నాను. అలా 'సీతారామం' ద్వారా వైజయంతీ ఫిలిమ్స్‌లో భాగమయ్యా. నాకు కథక్ అంటే ఇష్టం. క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకున్నా. 'సీతారామం'లో డ్యాన్స్ బ్యాక్‌గ్రౌండ్‌లో వచ్చే సీన్స్‌లో ఆ అనుభవం బాగా వర్కవుట్ అయ్యింది. కెరీర్‌లో ఇలాంటి పాత్రలు అరుదుగా వస్తాయి. దుల్కర్ సల్మాన్‌తో నటించడం మంచి జ్ఞాపకం. మొదటి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులు ఇంతలా అభిమానించడం ఆనందంగా ఉంది. తమిళ, మలయాళ సినిమాల్లోనూ అవకాశాలు వస్తున్నాయి. ఈ విషయంలో అశ్వినీదత్, స్వప్న.. ఇద్దరికీ రుణపడి ఉంటాను. తెలుగులో తప్పకుండా మరిన్ని సినిమాలు చేస్తాను. నేను ఛాలెంజింగ్ పాత్రలు కోరుకుంటున్నా. ప్రస్తుతం బాలీవుడ్‌లో 'పీపా' అనే చిత్రం చేస్తున్నా. ఇండియా, బంగ్లాదేశ్ నేపథ్యంగా సాగిపోయే అందమైన కథ ఇది. ఆదిత్యరాయ్ కపూర్‌తో 'పూజా మేరీ జాన్' చేశాను. ప్రేమ, పెండ్లి ఆలోచనలు ఇప్పట్లో లేవు. నా ఫోకస్ మొత్తం సినిమాలపైనే.



## 'వాల్తేరు వీరయ్య'లో రవితేజ పాత్ర అంత సేపు ఉండనుందా?

మాస్ మహారాజా రవితేజ కెరీర్‌లో ఎప్పుడు లేనంత స్పీడ్‌గా వరుసగా సినిమాలను చేస్తున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే ఈయన నటించిన 'ఖిలాడీ', 'రామారావు ఆన్ డ్యూటీ' సినిమాలు రిలీజైయ్యాయి. ఇక ఇప్పుడు 'ధమాకా' రిలీజ్‌కు సిద్ధమైంది. రవితేజ ఓ వైపు లీడ్ రోల్స్ చేస్తూనే మరో వైపు ముఖ్య పాత్రల్లో కూడా నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈయన ముఖ్య పాత్రలో నటించిన 'వాల్తేరు వీరయ్య' విడుదలకు సిద్ధంగా ఉంది. బాబి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో చిరంజీవి హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు సినిమాపై అంచనాలు నెలకొల్పాయి. ఇక ఈ చిత్రంలో రవితేజ పోలీస్ ఆఫీసర్‌గా కీలకపాత్ర పోషిస్తున్నాడు. కాగా ఈయన పాత్రకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. రవితేజ ఈ సినిమాలో నలభై నుండి నలభై అయిదు నిమిషాలు స్క్రీన్‌పై కనిపించనున్నాడట. ఫస్ట్ ఆఫ్‌తో పాటు సెకండ్ ఆఫ్‌లోనూ రవితేజ పాత్ర ఉండనుందట. ఈ చిత్రంలో చిరు ఫిషింగ్ యాడ్ యూనియన్ లీడర్‌గా కనిపించనున్నాడు. చిరుకు జోడీగా శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తుంది. మైత్రీ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకుగా రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం రవితేజ ఓ భారీ హిట్ కోసం ఎదురు చూస్తున్నాడు. 'క్రాక్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత 'ఖిలాడీ', 'రామారావు ఆన్ డ్యూటీ'లు వరుసగా ఫ్లాప్ అవడంతో మాస్‌రాజ తీవ్రంగా నిరాశపడ్డాడు. ప్రస్తుతం ఈయన ఆశలన్ని 'ధమాకా' పైనే ఉన్నాయి. త్రినాథ్‌రావు నక్కిన దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ చిత్రంలో రవితేజకు జోడీగా శ్రీలీలా హీరోయిన్‌గా నటిస్తోంది.



## ఓటీటీలోకి 'బింబిసారు'డు వచ్చేశాడు.. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫార్మ్ ఏదంటే?

ఎప్పుడెప్పుడా అని ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న 'బింబిసార' ఓటీటీలోకి వచ్చేసింది. నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 5న రిలీజై సంచలన విజయం సాధించింది. ఏడేళ్ళుగా హిట్టు కోసం పరితపిస్తున్న కళ్యాణ్‌రామ్‌కు ఈ చిత్రం కెరీర్ బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. బింబిసారుడిగా, దేవదత్తుడిగా కళ్యాణ్ ద్విపాత్రాభినయంతో అద్భుతమైన నటనను కనబరిచాడు. ఈ చిత్రం కళ్యాణ్‌రామ్ కెరీర్‌కు మంచి బూస్టప్ ఇచ్చింది. కాగా తాజాగా ఈ చిత్రం ఓటీటీలో విడుదలైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ 'జీ–5'లో గత అర్ధరాత్రి నుండి బింబిసార చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. ఫాంటసీ యాక్షన్ ఫిలిం నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఎన్‌టీఆర్ ఆర్ట్స్ పతాకంపై కళ్యాణ్‌రామ్ స్వీయ నిర్మాణంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. సంయుక్తమీనన్, కేథరిన్ ట్రెసా హీరోయిన్లుగా నటించారు. ఎమ్.ఎమ్ కీరవాణి బాణీలు సమకూర్చాడు. ఈ చిత్రానికి దాదాపు రూ.15 కోట్ల వరకు థియేట్రికల్ బిజినెస్ జరిగింది. ఫుల్ రన్‌లో రూ.40 కోట్ల వరకు షేర్‌ను సాధించి డబుల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ సినిమాతో టాలీవుడ్‌లో కళ్యాణ్‌రామ్ మార్కెట్ అమాంతం పెరిగింది. ప్రస్తుతం కళ్యాణ్‌రామ్ మూడు సినిమాలను సెట్స్‌పైన ఉంచాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038